SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ మంగళవారం 18 5—1971 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 47 6 పుటలు 15 పైసలు

ఆంధ్రపత్రిక సారస్వతానుబంధంలో గణదేవత చదువుతున్నారా?

303819

ప్రముఖ మాస పత్రిక భారతి చదవండి

తెలంగాణా సమస్యా పరిష్కార సాధనకు ఇదే అనువైన సమయం

ఢిల్లీలో సహాలోచనలపై చొక్కారావు ప్రకటన

"మేఘాలయ" వంటి ప్రతిపాదన ఏదీ ఆలోచనలో లేదని ముఖ్యమంత్రి సన్నిహితుల వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 17:

తెలంగాణా సమస్యా పరిష్కారానికి "మేఘాలయ" పద్ధతి వంటి ప్రతిపాదన ఆలోచనలో వున్నదన్న వార్తలపై ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ జువ్వాది చొక్కారావు నేడిక్కడ వ్యాఖ్యానిస్తూ తెలంగాణా సమస్యా పరిష్కారానికి ఇప్పుడు చక్కని అదను వున్నది అని చెప్పారు.

శ్రీ చొక్కారావు యిలా అన్నారు:

గత రెండు ఏళ్ళుగా తెలంగాణా సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధితో నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నాను. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి, తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు, ప్రధానమంత్రి ప్రభృతులతో నేను అనేక సహాలోచనలు జరుపుతున్నాను. అప్పుడప్పుడు జరిగే ఆ సహాలోచనలలో అనేక సూచనలు చేయడం జరిగింది. ఈ వ్యవహారంతో సంబంధం వున్నవారందరూ సమస్యాన్ని ప్రదర్శించితే సమస్యకు పరిష్కారం దుర్ఘటం కాదని నా విశ్వాసం.

ఢిల్లీ వెళ్ళేముందు అనేక విషయాలను నేను డాక్టర్ చెన్నారెడ్డిగారితో మాట్లాడాను. ఢిల్లీ వెళ్ళిన తర్వాత ప్రధానమంత్రితో డాక్టర్ చెన్నారెడ్డితో సహాలోచనలకు ఇది మంచి అదను అని తగిన వాతావరణం ఇప్పుడు ఏర్పడిందని చెప్పాను. రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని, అదే ఇతర విషయాలను ఆమెకు ఎరుక పరచాను. తెలంగాణా సమస్యపై ప్రధానమైన వారందరితోనూ ప్రధాన మంత్రి సహాలోచనలు జరిపిన మీదటనే పరిష్కారం పొందగలము.

శాసన సభలో ప్రజాసమితి పక్షం వాయకుడు శ్రీ సూకలరామచంద్రారెడ్డి సమస్యా పరిష్కారానికి సర్వాధికారాన్ని ప్రజాసమితి కార్యవర్గం డాక్టర్ చెన్నారెడ్డికి ఇచ్చిందని అన్నారు.

ముఖ్యమంత్రి వ్యాఖ్యల వ్యాఖ్య

మేఘాలయ పద్ధతి వంటి ప్రతిపాదన ఏదీ తెలంగాణా విషయాలో ఆలోచనలో లేదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి సన్నిహిత వర్గాల వారు అన్నారు. శ్రీ చొక్కారావు ఢిల్లీ వెళ్ళినప్పుడల్లా, పరిష్కార మార్గాన్వేషణకు బదులుగా కొంత గందరగోళాన్ని సృష్టిస్తున్నారని వారన్నారు.

కేంద్రప్రభుత్వం బంగ్లాదేశ్ వ్యవహారాలతో రోజూ కోటి రూపాయల చొప్పున కాంది శికులపై వ్యయం చేస్తూ అందులో తలమునకలుగా నిమగ్నమై వున్నదని, దేశం అంతటి దృష్టి కూడా సరిహద్దుల మీదనే వున్నదని వారు చెప్పారు.

'తమిళనాడు రాజభవన్‌ని జంతు ప్రదర్శనశాల చేసేస్తున్నారట, మన ముఖ్యమంత్రి భవనంలో చేపల ప్రదర్శనాలు పెడ్తారా ఏమిటి?'

రాక్షస శిశువు

మంగళూరు, మే 17: కంకనాడిలోని ఒక ఆసుపత్రిలో నేడు 22 సంవత్సరాల వయస్సుగల ఒక స్త్రీకి రెండు ముఖాలు, రెండు చెవులు, ఒక మెడ, ఒకే శరీరం, నాలుగు చేతులు, నాలుగు కాళ్ళు గల రాక్షస శిశువు జన్మించింది.

అచేతనంగా వున్న ఈ శిశువునకు శస్త్రచికిత్స ద్వారా మాతృగర్భంనుంచి బయటికి తీయడం జరిగింది.

ఇది చాలా అరుదైన, ప్రమాదకరమైన కవల శిశువని, ఒక దశలో మాతృగర్భంలో కవలలు విడిపోవడం అసంపూర్తిగా జరిగినందున ఇది సంభవించి వుండ వచ్చునని, ప్రసూతి విభాగం అధికారి డాక్టర్ టి. కె. కె. భట్ పేర్కొన్నారు.

శాసనసభ్యుడు శ్రీ పంతం కామరాజు మృతి

కాకినాడ, మే 17: కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ పంతం కామరాజు (63) నిన్న ఉదయం యిక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించారు. ఆయనకు గుండెపోటు వచ్చింది. భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు వున్నారు. (స్వ. వి.)

కేరళ ముఖ్యమంత్రి అస్వస్థత

కొచిన్, మే 17: కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ విశ్రాంతి తీసుకోవలసినదిగా వైద్యులు సలహా ఇచ్చారు. తమకు మూండో గొప్పి వచ్చినట్లు శ్రీ మేనన్ తెల్పారు. నేడాయనను ప్రత్యేక నిపుణుడు పరీక్షించి విశ్రాంతి తీసుకోవలసినదిగా సలహా యిచ్చారు.

శ్రీ మేనన్ పరిస్థితి నేడు బాగా మెరుగుగా ఉన్నదని ఆయన ఆంతరంగిక కార్యదర్శి చెప్పారు. శ్రీ మేనన్ నేటి సాయంకాలం తిరువేంద్రంకు తిరిగివెళ్ళి, అక్కడ డాక్టర్ల చేత పథకం పరీక్ష చేయించుకోవలసి ఉంది.

కేంద్రమంత్రుల హోదాకు శాఖలకు హిందీ పేర్లు

ఆర్థిక మంత్రికి "విత్తమంత్రి", వ్యవసాయ మంత్రికి 'కృషిమంత్రి', శాఖలకు 'మంత్రాలయ'

న్యూఢిల్లీ, మే 17: మంత్రిమండలి సభ్యుల హోదాలకు, కేంద్ర మంత్రిత్వ శాఖల విభాగాల పేర్లకు హిందీలో వాడే పదాలను మంత్రివర్గ సచివాలయం నేడు ప్రకటించింది. అధికారయుతమయిన పనులలో వినియోగానికి గాను ఆంగ్ల పదాలకు తుల్యమయిన ఈ హిందీ పదాలను విడ్డేశించడం జరిగింది.

దీని ప్రకారం శ్రీమతి ఇందిరాగాంధిని ప్రధానమంత్రి అని వ్యవహరించవలసి వున్నది. వ్యవసాయ శాఖామంత్రిని కృషి మంత్రి అని ఆర్థిక శాఖామంత్రిని విత్త మంత్రి అని రక్షణమంత్రిని రక్షా మంత్రి అని విదేశీ వ్యవహారాల మంత్రిని విదేశ్ మంత్రి అని వ్యవహరించాల్సి వుంటుంది.

మంత్రిత్వ శాఖలను మంత్రాలయ అని విభాగాలను విభాగ్ అని వ్యవహరిస్తారు.

లోక్‌సభ, రాజ్యసభ సచివాలయాలు రెండూ కూడా మంత్రులకొత్త హోదాలను, మంత్రిత్వ శాఖల కొత్త పేర్లను పార్లమెంటు సభ్యుల దృష్టికి తెస్తూ ఆంగ్లంలో, హిందీలో ప్రశ్నలకు నోటీసులు ఇచ్చినప్పుడు ఈ హోదాలను పేర్కొనవలసిందిగా కోరారు.

మంత్రివర్గ సచివాలయానికి కూడా మంత్రిమండలి సచివాలయం అని పేరు పెట్టారు. భారత ప్రభుత్వ నిబంధనలను సవరిస్తూ రాష్ట్రపతి జారీచేసిన ప్రకటనతో మంత్రిత్వశాఖల విభాగాల కొత్త పేర్లు పొందు పరచబడినాయి.

—:o:—

జాతీయ పాడుపులో శ్రీకాకుళం అగ్రస్థానం

శ్రీకాకుళం, మే 17: జాతీయ పాడుపు కార్యక్రమంలో శ్రీకాకుళంజిల్లా ఆంధ్రప్రదేశ్‌లో ప్రథమస్థానం వహించింది. జిల్లా జాతీయ పాడుపు అధికారి శ్రీ ఎ. శ్రీరాములు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

జిల్లాలో గత సంవత్సరం ఒక కోటి మూడు లక్షల రూపాయలు పాడుపు చేయడం జరిగింది. (స్వ. వి.)

ఎట్టి అవాంతరం వచ్చినా సమ్మె కొనసాగింపు: ఉద్యోగుల నిర్ణయం

భారీ త్యాగాలకు సిద్ధం కావాలని సిబ్బంది సమిష్టి మండలి ఉపసంఘం విజ్ఞప్తి: 21న మృత వీరుల దినం పాటింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, మే 17:

నేటికి 36 రోజులుగా సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె, ఎట్టి అవాంతరం వచ్చినా, ఉద్యోగుల కోర్కెలను ప్రభుత్వం ఆమోదించేవరకు కొనసాగాలని, ఉద్యోగుల సమిష్టి మండలి ఉపసంఘం నిర్ణయించింది.

ఉపసంఘం 15, 16 తేదీలలో యిక్కడ సమావేశమైంది.

ఈ నెల 25 తర్వాత కూడా ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడక పోతే పెద్ద పెద్ద త్యాగాలు చేయడానికి సిద్ధం కావలసిందని, ఉద్యోగులను ఉపసంఘం కోరింది.

ఈ నెల 12 న తిరుపతిలో యిద్దరు ఉద్యోగుల మృతికి జోహార్లు అర్పించినవైనా పోలీసు కాల్పులను తీవ్రంగా ఖండిస్తూ ఉపసంఘం ఒక తీర్మానం చేసింది. ఈ సంఘటనపై వెంటనే న్యాయ విచారణ జరగాలని, అక్కడి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటును సస్పెండ్ చేయాలని ఉపసంఘం కోరింది.

ఈ 21 న రాష్ట్ర మంతటా వ్యక్తిగత మృతవీరుల దినోత్సవం జరుగుతుంది. ఆ రోజు ఉద్యోగుల ఊరేగింపులు, సభలు జరిపి సాధ్యమైనంతవరకు తీవ్రతరం చేయడానికి సదస్సు నైరోంటూరు.

ఉపసంఘం ఈ క్రింది కార్యక్రమాన్ని నిర్ణయించింది.

(1) మమ్మల్ని చేరకుండా ఆఫీసులకు వెళ్లే వారిని పికెట్ చేయడం.

(2) దేశం ఎదుర్కొంటున్న ఆర్థికసంక్షోభాన్ని అర్థిక శక్తి కేంద్రీకరణ, సంపద్రణం, సమ్మల ఎగుమతి, సమయానికి అగ్గిపుట్టుగా వ్యవహరించడానికి ప్రభుత్వ నిరాదరణ గురించి వివరించడానికి ప్రజలను కలుసుకునేందుకు సమావేశాలు ఏర్పాటు.

(3) మంత్రులు పర్యటనకు వచ్చినప్పుడు పరిస్థితి తీవ్రతను సమర్థవంతం చేయడానికి ప్రదర్శనలు, రాయబారాలు నడపడం.

(4) హైదరాబాదులో గవర్నర్ వద్దకు రాయబారం. ఈ రాయబారం చెల్లే లేదని ఉద్యోగుల సమిష్టి మండలి నిర్ణయిస్తుంది.

ఉద్యోగుల కోర్కెలను అంగీకరించవలసిందిగా ముఖ్యమంత్రిని అభ్యర్థిస్తూ ఆయన వద్దకు రాయబారం వెళ్ళవలసిందిగా ప్రజలను, వారి ప్రతినిధులను ఈ కార్యాచరణ సమితి కోరింది.

గ్రామసేవకుల సంఘం ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

రాష్ట్రంలోని గ్రామ సేవకులందరూ ప్రజలను, గ్రామ నాయకులను కలుసుకుని, సమ్మె చేస్తున్న ఎస్. జి. ఓ. ల కోర్కెలను వారికి వివరించి, వారి మద్దతు సంపాదించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ సేవకుల, గ్రామ సేవకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. అనంతరాములు విజ్ఞప్తి చేశారు.

తిరుపతిలో పోలీసు కాల్పులకు గురి అయిన వారి కుటుంబాల సహాయానికి ఉదారంగా విరాళాలివ్వవలసిందని, ఆయన గ్రామ సేవకులను కోరారు.

—:o:—

ఆఫ్ఘన్ ప్రధాని రాజీనామా

కాబూల్, మే 17: ఆఫ్ఘన్ ప్రధాని నూర్ అహమ్మద్ ఇతిమదీ నేడు తన మంత్రివర్గం రాజీనామాను రాజు మహమ్మద్ జహీర్ షాకు సమర్పించినట్టు ఆధికారి ప్రకటన జరిగింది.

గత రాత్రి సమర్పించబడిన ఈ రాజీనామాను రాజు ఆమోదించారు. అయితే కొత్త మంత్రివర్గం ఏర్పడే వరకు ఆయనను అధికారంలో ఉండమని కోరారు.

భవిష్యత్తులో పార్లమెంటుకు, ప్రభుత్వానికి మధ్య మరింత సన్నిహిత సహకారం నెలకొనగలదనే ఆశాభావంతో తాను రాజీనామా చేసినట్టు ప్రధాని ప్రకటించారు. 1969 సెప్టెంబరులో ఇప్పటి ప్రధాని అధికారంలోకి వచ్చారు.

—:o:—

భారత్‌లో భూటాన్ ప్రతినిధి

న్యూఢిల్లీ, మే 17: హిమాలయ రాజ్య ప్రతినిధి ఒకరు ఇక నుంచి భారత్‌లో ఉంటారు.

భారత్‌లో భూటాన్ తొలి ప్రతినిధిగా శ్రీ లయోన్‌పోమా వాంగ్‌చుక్ నియమితులయ్యారు. ఆయన తన నియామక అధికార పత్రాలను నేటి ఉదయం రాష్ట్రపతికి సమర్పించారు.

భారత్‌లో భూటాన్ ప్రతినిధి నియామకం అంతర్జాతీయ రంగంలో భూటాన్ ప్రవేశానికి నాంది అని శ్రీ లయోన్‌పో ఈ సందర్భంలో అన్నారు.

ఇస్తాంబుల్‌లోని ఇజ్రేల్ దౌత్య ప్రతినిధి అపహరణ

ఇస్తాంబుల్, మే 17: ఇస్తాంబుల్‌లోని ఇజ్రేల్ దౌత్య ప్రతినిధి నేడు దొంగిలింపబడ్డారని పోలీసులు ప్రకటించారు.

ఈజిప్టులో మరో మంత్రి తొలగింపు

కైరో, మే 17: ఈజిప్టులో కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ కమల్ హెన్రీ బాదిర్‌ను ఆ పదవి నుంచి తొలగించారు. ఈ స్థానంలో శ్రీ అబ్దుల్ మాలిక్‌సాద్‌ను అధ్యక్షుడు అన్వర్‌సాదత్ నియమించారని మధ్యప్రాచ్య వార్తాసంస్థ తెలియజేసింది.

ఇంతవరకు రాజీనామా చేసిన మంత్రులలో ఈయన ఏడవవాడు.

ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి పన్నిన కుట్రను భగ్నం చేశానని అధ్యక్షుడు సాదత్ గత శుక్రవారంనాడు రేడియోలో ప్రకటించారు.

కమ్యూనికేషన్ల శాఖ మంత్రిని తొలగించడానికి గల కారణాలు వెల్లడి కాలేదు.

శ్రీ బాదిర్ తొగడ స్థానంలో లెఫ్టినెంట్ జనరల్‌గా పని చేశారు. ప్రస్తుతం జాతీయ శాసనసభ్యుడు.

సాదత్‌కు అనుకూలంగా ప్రదర్శనలు

అధ్యక్షుడు అన్వర్ సాదత్‌కు అనుకూలంగా నిన్న కైరోలో ప్రదర్శనలు జరిగాయి. ఇటీవలండగా అధ్యక్షుని పట్ల విదేయత తెల్పుతూ సైనిక దళాల అధికారులు వర్తమానాలు పంపారు.

మత వ్యవహారాల మంత్రి అబ్దుల్ అజీజ్ కమల్ నాయకత్వాన ఉలేమాల ప్రతినిధులు సాదత్‌ను కలుసుకుని తమ మద్దతు ప్రకటించారు.

ఈజిప్టులో రాజకీయ పరిణామాలు ఆంతరంగిక వ్యవహారమని, వీటిలో జోక్యం చేసుకోదలచలేదని రష్యా అభిప్రాయపడుతున్నట్టు అల్‌అహ్రామ్ పత్రిక వెల్లడించింది.

కొత్త సైన్యాధిపతి నియామకం

ఈజిప్టు సైనిక దళాల ప్రధానాధికారిగా మేజర్ జనరల్ సాద్‌మహమ్మద్ అలీ—హుస్సేన్ అల్—షాజ్లీ నియమింపబడినారు.

జనరల్ మహమ్మద్ ఫౌజి తొలగింపబడ్డ యుద్ధమంత్రిగా జనరల్ మహమ్మద్ అహ్మద్ సాదిక్‌ను గత గురువారమునాడు నియమించారు. నిన్న ఈ సాదిక్ స్థానంలో మేజర్ జనరల్ అల్—షాజ్లీని నియమించారు.

జనరల్ ఫౌజి పెక్కుమంది నాయకులతోపాటు గృహ నిర్బంధంలో ఉన్నారు.

డేవిస్ కప్ టెన్నిస్:

తూర్పు మండలం ఫైనల్స్ జపాన్‌పై బారత్ గెలుపు

టోక్యో, మే 17: తూర్పు మండలం డేవిస్‌కప్ టెన్నిస్ ఫైనల్స్‌లో భారత్ జట్టు నేడు జపాన్ జట్టుపై 3—1 ఆధిక్యతను సంపాదించింది. ఈ ఆధిక్యత మీలాంగా భారత్ జట్టు జపాన్‌పై గెలవి కప్పును సాధించుకొన్నది.

నేడు జరిగిన రివర్స్ సింగిల్స్‌లో భారతీయ ఆటగాడు ప్రేమ్‌జిత్‌లాల్, జపానీస్ ఆటగాడు తోషిరో సకాయ్‌ని 6—2, 6—2, 6—4 స్కోరుతో నోడించాడు.

సకాయ్ ఆట చాలా సేలవంగా, లోపభూయిష్టంగా వున్నది. అతడు కనీసం 9 సార్లు సర్వీసును వదులుకోవలసి వచ్చింది. ఎనభయిజ్జడయిన లాల్ నిలకడగా ఆడి నిరాయాసస్థితిలో లేకుండా నేశాడు.

నేడు తాను మొబ్బుటకంటే చాలా బాగా ఆడగలిగానని లాల్ చెప్పుకొన్నాడు.

ఆటుమ్మ పట్టిన కారణంగా మూడు నెలల తర్వాత మొట్టమొదటి సారి ఆడుతూ సెల్లోగ్లాడం పోరాడుతూ ఆడుతూ పోరాడుతూ ఆడుతూ పోరాడుతూ ఆడుతూ

వేసెక్టమీ కావలెను

శుభ్రత, వైద్య సౌకర్యం లేకుండా మూల వ్యాధి నిర్మూలన చేయబడును. పూర్తిగా వసతులు అనుకూలం. ఖర్చులు రు. 20/— వి. పి. పి. ఖర్చులు రు. 3/— 15 రోజులకు వ్రాయండి.
RAMCO (V. R. Naidu)
Sion Post, Bombay-22.

IV వస్మాల్ కాజెస్ కోర్టు
మద్రాసు
S. No. 103/71
వాది: ఎం. వి. రమణమూర్తి,
ప్రతివాది: పుల్లా రంగయ్య S/O పుల్లా కోటిరెడ్డి, తుళ్ళపాలెం (పి.ఓ.) ఒంగోలుజిల్లా.
రు. 953—30 పరిహారం ఖర్చులు రాలేట్టుకొనుటకు వాది దాఖలు చేసిన పై దావా మీరు కోర్టులో హాజరగు విషయం తేది 14—6—71 నాడు వాయిదా వేయబడినదని తెలియచేయబడ్డారు.
పి. శేషయ్య & పి. రాఘవయ్య
వాది తరపు అడ్వకేట్లు, మద్రాస్,

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు నెం. 16/1971

రాజమండ్రి వద్ద గోదావరినదిపైన రైలు—కమ్— రోడ్డు వంతెన నిర్మాణము నందర్భముగా ఈ క్రింద తెలిపిన పనులకు రీ యిన్‌ఫోర్స్‌డ్ అండ్ ప్రెస్ కంక్రీట్ పనులలో అనుభవము గల కంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండర్లను చీఫ్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్) వారు 21—6—71 సా. 3 గంటల వరకు స్వీకరించెదరు.

పని పేరు	పని సుమారు విలువ	ధరావతు
రోడ్ డెక్‌కు అప్రోచ్ వయాడక్టు, పాక్షికంగా సోలిడ్ పౌండేషనులు, పాక్షికంగా పైల్ పౌండేషనులతో నిర్మాణం, ఆర్. సి. సి. కాలమ్స్, ప్రెస్ కంక్రీటు కాంక్రీటు గర్డర్స్, ఆర్. సి. సి. డెక్ స్లాబ్స్, ఫుట్‌పాత్స్, హాండ్ రైలింగ్స్ వగయిరా—	రూ 975000	రూ 19500

టెండరు డాకుమెంట్లను 10—6—1971 వరకు పోస్టు ద్వారాను, 18—6—71 వరకు స్వయంగాను ఈ క్రింది సంతకపుదారుని కార్యాలయమునందును మరియు డివిజనల్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్) / గోదావరి బ్రిడ్జి, దక్షిణమధ్యరైల్వే, రాజమండ్రి వారినుండి పొందవచ్చును. టెండరుఫారములు ఖరీదు పెట్టి ఒకటికి పోస్టు ద్వారా పొందుటకు రు. 30 లను స్వయంగా పొందుటకు రు 25 లను చీఫ్ క్యాషియర్ లేక డివిజనల్ పే మాస్టర్ లేక ఈ రైల్వేకు చెందిన ఏ స్టేషన్‌మాస్టరుకుగాని చెల్లించి రసీదును దాఖలుపర్చి టెండరు డాకుమెంట్లు పొందవలెను. ధరావతు డబ్బును 21—6—1971 మధ్యాహ్నం 2 గంటలకు లోగా చెల్లించవలెను. టెండర్లు 21—6—1971 సా. 3—30 గంటలకు ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసులో తెరువబడును.
చీఫ్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్)
Pub: 80/71-72 సికింద్రాబాద్—25.

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు నెం. 203

ఈ క్రింద తెలిపిన పనులకు 14—6—1971 తేది సా: 3 గంటల వరకు సీలు చేసిన కవర్ టెండర్లను ఈ క్రింది సంతకపుదారునిచే స్వీకరించబడును.

వ.నెం.	పని పేరు	సుమారు పరిమాణం	సుమారు విలువ	ధరావత్తు
1.	నిడమానూరు డిపో వద్దకు 40 ఎం. ఎం. గేజుగల గట్టి మన్నికైన రాతికంకరను సరఫరా చేసి, ప్రోగులుచేయుట. దానిని తెనాలి-మచిలీపట్నం సెక్షన్ మీద లైను మీద పరచుట (ఒక వైపు మాత్రము).	ఘ. మీ. 16000	రూ. 4,00,000	రూ. 10000

టెండర్లు కావలసిన వారు వాటి ఖరీదు రు. 10/—లను 10—6—1971 తేదీ వరకు చీఫ్‌క్యాషియర్, దక్షిణ మధ్యరైల్వే, సికింద్రాబాద్ లేక డివిజనల్ క్యాషియర్, విజయవాడ లేక దక్షిణ మధ్యరైల్వే మీద గల స్టేషన్ మాస్టరుకు గాని చెల్లించి దరఖాస్తుపొందిన కాష్ రశీదును దాఖలు పర్చి ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసునుండి నిర్ణీత టెండరు ఫారములను పొందవలెను. ఈ డబ్బు తిరిగి యివ్వబడదు. టెండరు ఫారములు 7—6—71కి తర్వాత పోస్టులో పంపబడవు.

టెండర్లు జారీ చేయుటకు ఆఖరు తేది...	10—6—71 సా: 5 గం.
ధరావతు చెల్లించుటకు ఆఖరు తేది	11—6—71 సా: 3 గం.
టెండర్లు దాఖలుచేయుటకుఆఖరుతేది	14—6—71 సా: 3 గం.
టెండర్లు తెరువబడు తేది	14—6—71సా3.30గం.

డివిజనల్ సూపరింటెండెంట్,
Pub 82/71—72 విజయవాడ.

దక్షిణ మధ్యరైల్వే
టెండరు నోటీసు నెం. 16/1971

రాజమండ్రి వద్ద గోదావరినదిపైన రైలు—కమ్— రోడ్డు వంతెన నిర్మాణము నందర్భముగా ఈ క్రింద తెలిపిన పనులకు రీ యిన్‌ఫోర్స్‌డ్ అండ్ ప్రెస్ కంక్రీట్ పనులలో అనుభవము గల కంట్రాక్టర్లనుండి సీలుచేసిన టెండర్లను చీఫ్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్) వారు 21—6—71 సా. 3 గంటల వరకు స్వీకరించెదరు.

పని పేరు	పని సుమారు విలువ	ధరావత్తు
రోడ్ డెక్‌కు అప్రోచ్ వయాడక్టు, పాక్షికంగా సోలిడ్ పౌండేషనులు, పాక్షికంగా పైల్ పౌండేషనులతో నిర్మాణం, ఆర్. సి. సి. కాలమ్స్, ప్రెస్ కంక్రీటు కాంక్రీటు గర్డర్స్, ఆర్. సి. సి. డెక్ స్లాబ్స్, ఫుట్‌పాత్స్, హాండ్ రైలింగ్స్ వగయిరా—	రూ 975000	రూ 19500

టెండరు డాకుమెంట్లను 10—6—1971 వరకు పోస్టు ద్వారాను, 18—6—71 వరకు స్వయంగాను ఈ క్రింది సంతకపుదారుని కార్యాలయమునందును మరియు డివిజనల్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్) / గోదావరి బ్రిడ్జి, దక్షిణమధ్యరైల్వే, రాజమండ్రి వారినుండి పొందవచ్చును. టెండరుఫారములు ఖరీదు పెట్టి ఒకటికి పోస్టు ద్వారా పొందుటకు రు. 30 లను స్వయంగా పొందుటకు రు 25 లను చీఫ్ క్యాషియర్ లేక డివిజనల్ పే మాస్టర్ లేక ఈ రైల్వేకు చెందిన ఏ స్టేషన్‌మాస్టరుకుగాని చెల్లించి రసీదును దాఖలుపర్చి టెండరు డాకుమెంట్లు పొందవలెను. ధరావతు డబ్బును 21—6—1971 మధ్యాహ్నం 2 గంటలకు లోగా చెల్లించవలెను. టెండర్లు 21—6—1971 సా. 3—30 గంటలకు ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసులో తెరువబడును.
చీఫ్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్)
Pub: 80/71-72 సికింద్రాబాద్—25.

దక్షిణ మధ్య రైల్వే
టెండరు నోటీసు నెం. 203

ఈ క్రింద తెలిపిన పనులకు 14—6—1971 తేది సా: 3 గంటల వరకు సీలు చేసిన కవర్ టెండర్లను ఈ క్రింది సంతకపుదారునిచే స్వీకరించబడును.

వ.నెం.	పని పేరు	సుమారు పరిమాణం	సుమారు విలువ	ధరావత్తు
1.	నిడమానూరు డిపో వద్దకు 40 ఎం. ఎం. గేజుగల గట్టి మన్నికైన రాతికంకరను సరఫరా చేసి, ప్రోగులుచేయుట. దానిని తెనాలి-మచిలీపట్నం సెక్షన్ మీద లైను మీద పరచుట (ఒక వైపు మాత్రము).	ఘ. మీ. 16000	రూ. 4,00,000	రూ. 10000

టెండర్లు కావలసిన వారు వాటి ఖరీదు రు. 10/—లను 10—6—1971 తేదీ వరకు చీఫ్‌క్యాషియర్, దక్షిణ మధ్యరైల్వే, సికింద్రాబాద్ లేక డివిజనల్ క్యాషియర్, విజయవాడ లేక దక్షిణ మధ్యరైల్వే మీద గల స్టేషన్ మాస్టరుకు గాని చెల్లించి దరఖాస్తుపొందిన కాష్ రశీదును దాఖలు పర్చి ఈ క్రింది సంతకపుదారుని ఆఫీసునుండి నిర్ణీత టెండరు ఫారములను పొందవలెను. ఈ డబ్బు తిరిగి యివ్వబడదు. టెండరు ఫారములు 7—6—71కి తర్వాత పోస్టులో పంపబడవు.

టెండర్లు జారీ చేయుటకు ఆఖరు తేది...	10—6—71 సా: 5 గం.
ధరావతు చెల్లించుటకు ఆఖరు తేది	11—6—71 సా: 3 గం.
టెండర్లు దాఖలుచేయుటకుఆఖరుతేది	14—6—71 సా: 3 గం.
టెండర్లు తెరువబడు తేది	14—6—71సా3.30గం.

డివిజనల్ సూపరింటెండెంట్,
Pub 82/71—72 విజయవాడ.

6% ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు
బాండ్స్ 1983
రు. 450 లక్షలకు
(పడ్డి చెలి చుట్టు, అసలు తిరిగి యిచ్చుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హామీ గలదు)

ఇండియన్ ట్రస్టు చట్టముక్రింద ఈ బాండ్లు ట్రస్టీ సెక్యూరిటీలు మరియు ఇన్సూరెన్సు చట్టము, బ్యాంకింగ్ కంపెనీల చట్టముక్రింద అప్రూవుడ్ సెక్యూరిటీలు గ పరిగణలవు.

జారీ విలువ రు. 99—75 ఒక వంద రూపాయలకు సహజ మొత్తముగా 24 మే 1983న తిరిగి ఇవ్వబడును.

చందాలు రొకముగా లేక చెక్కుల రూపములో 24 మే 1971 నుండి తీసుకొనబడును. మొత్తము చందాదార్ పూర్తి మొత్తము సమర్పించగా రు. 495 లక్షలకు చేరినతరువాత మందు నోటీసు లేకుండగనే చందాదార్ జాబితాలు మూసివేయబడును. కాని 29 మే 1971 తేదీన బిజినెస్ పూర్తి అయ్యే లోపుగా మాత్రము పై జాబితా ముగించబడును.

దరఖాస్తులను (ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల స్టేట్ బ్యాంక్‌ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలలోనూ, టౌంబాయి, మద్రాసులలో గల బ్రాంచీలలోనూ (బి) స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా, ఢిల్లీ, కలకత్తా, బెంగుళూరు బ్రాంచీలలోనూ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ బ్రాంచీలు లేని చోట్ల గల స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోనూ (సి) రాష్ట్రంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మరియు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు లేనిచోట్ల ప్రధాన పోస్టాఫీసులలోనూ (డి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోగల అన్ని ఆంధ్రా బ్యాంకు బ్రాంచీలలోనూ (ఇ) ఆంధ్రప్రదేశ్‌లో గల సిండికేట్ బ్యాంక్ బ్రాంచీలన్నింటిలోనూ స్వీకరించెదరు.

జారీకి సంబంధించిన నిబంధనలు గల ప్రకటన మరియు దరఖాస్తు ఫారములను, పై తెలిపిన అన్ని రెసీవింగ్ ఆఫీసులలోనూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని, అన్ని ప్రెఫెక్టులు, సబ్ ప్రెఫెక్టులలోనూ, ఎలెక్ట్రిసిటీ బోర్డు కార్యాలయములలోనూ లభించగలవు.

దస్తగిరి పంచాయతి
టెండరు నోటీసు

పశ్చిమగోదావరి జిల్లా, నర్సాపురం తాలూకా దస్తగిరి గ్రామపంచాయితీకి 1971—72 సంవత్సరానికు కావలసిన స్ట్రీట్ లైటింగు పథకాలకు 40 W వత్తులు వేయుటకు తేది 27—5—1971న సంవత్సరం తేదీ సాయంకాలం గం. 3—00 బు వరకు పంచాయితీ కార్యాలయములో పంచాయతీ కార్యనిర్వహణాధికారిచేగాని వారి అనుమతిపొందిన వారిచేగాని సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదే రోజు సాయంకాలం గం. 4—00 లకు హాజరయిన టెండరు దార్లు సమక్షంలో తెరువబడును. టెండరు పెట్టదలచినవారు రు. 35 బు ధరావతు చెల్లించవలెను. కంపెనీ పేళ్ళు ఉపయోగించవలెను. ధరావతు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.

(సం) ఉపసర్పంచి పార్వతీశ్వరరావు,
కార్యనిర్వహణాధికారి.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,
టెండరు నోటీసు
నెం G.M/A/34 తేది 6—5—71

రామప్పగుడి ప్రాంతం మరియు ఎల్లందు డివిజనులలోగల గుబ్బన్న సెల్ప్—సింకింగ్ లారీలద్వారా నెలకొన్న రవాణా పనులు చేయుటకై ది జనరల్ మేనేజరు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పోస్టు, ఖమ్మం జిల్లా వారిచే సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

టెండరు కాపీలు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారి రు. 15/— నీజ చెల్లించి, జనరల్ మేనేజరు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారినుండి పై అడ్రసుపై పొందవచ్చును. ఒక్కొక్క పనికి రు. 1000/— వంతున డిపాజిట్లు చెల్లించబడిన రోజు జతపర్చినచో టెండర్లు జనరల్ మేనేజరు, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారికి తేది 22 మే 1971 లోగా చేరునట్లు పంపవలెను.

ఎక్కువ డిపాజిట్ సొమ్ము లేకుండా మరియు గడువుతేది దాటి దాఖలగు టెండర్లు వెంటనే నిరాకరించబడును.

జనరల్ మేనేజరు.
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,
కొత్తగూడెం కాలరీస్ పోస్ట్, (ఆంధ్రప్రదేశ్)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
(ప్రజాపనులశాఖ (రహదారులు భవనములశాఖ)
జాతీయ రహదారుల సర్కిల్
నూతన టెండింగు ఇంజినీరువారి కార్యాలయం
గుంటూరు
టెలిగ్రామ్: సూపర్‌పేవ్
పోస్ట్ నెం. 20326
C.306-D1. 70Dt13—5—71
చిట్ టెండరు నోటీసు తేది 31—3—71
మరియు చిట్ టెండరు నోటీసు తేది 7—4—71కి రెండవ సవరణ

చిట్ టెండరు నోటీసు
తేది 31—3—71

1. మద్రాసు—కలకత్తా జాతీయ రహదారి మైలు (118 నుండి 127) కి.మీ. 189.96 నుండి 204.60 వరకు విశాలము చేయుట మరియు బలపర్చుట
2. 3—డిటో— (మైలు 127 నుండి 136 వరకు) కి. మీ. 204.60 నుండి 219.228 వరకు విశాలము చేయుట మరియు బలపరచుట.
3. —డిటో— (మైలు 151 నుండి 169 వరకు) కి. మీ. 244.00 నుండి 273.10 వరకు విశాలము చేయుట మరియు బలపరచుట.
4. —డిటో— (మైలు 283 నుండి 290 వరకు) కి. మీ. 24.37 నుండి 35.70 వరకు విశాలము చేయుట మరియు బలపరచుట.

చిట్ టెండరునోటీసు 7-4-71
1. మద్రాసు— కలకత్తా జాతీయ రహదారి నెం. 5 (మైలు 136 నుండి 151 వరకు) కి. మీ. 219.228 నుండి 244.00 వరకు విశాలము చేయుట మరియు బలపరచుట.

పై సుదర్శనించిన చిట్ టెండరు నోటీసులోని 5 పనులకు సీలుచేసిన టెండర్లు 9—6—1971 తేది సాయంత్రం 3 గంటల వరకు స్వీకరించబడును.

టెండరు షెడ్యూలు ఇచ్చు తేదీలు: 25—5—71 నుండి 2—6—71. ఇతర నిబంధనలలో ఎట్టి మార్పులు లేవు.

(సం) టి. శ్రీనివాస మొదలి,
సూపరింటెండింగ్ ఇంజినీరు
జాతీయ రహదారుల సర్కిల్
గుంటూరు—4.

ఆంధ్ర పత్రిక వారపత్రిక చదవండి!

తిరుపతిలో యాత్రికులకు ఉత్తమ సౌకర్యాలు
ముఖ్యమంత్రితో దేవాదాయ కమిషనర్ చర్చ

హైదరాబాదు, మే 17: ఉదయం కొండమీద శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మూడవ అరలో లోపల స్వామి దర్శనానికి వచ్చిన యాత్రికులు ఉత్తరద్వారపై నుంచి నాలుగు వైపులా నిలబడి ఒక కొత్త ద్వారం ద్వారా బయటకు వస్తారని దేవాదాయ కమిషనర్ శ్రీ కొండయ్య, వెంకటేశ్వరరావు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డితో విన్న అదనపు సమాచారంలో వెల్లడించారు. ఈ ప్రతిపాదన ఉద్దేశ్యం అనులక్ష్యంగా తిరుపతికి వచ్చే యాత్రికులు ఇబ్బందులు పడకుండా చేయడానికి ఇప్పటికన్నా హెచ్చు సంఖ్యలో దేవుని దర్శనం జరిగే ఉద్దేశ్యంతో దేవస్థానంవారే ఈ ప్రతిపాదనను అలోచిస్తున్నారని శ్రీ వెంకటేశ్వరరావు ముఖ్యమంత్రికి తెలియజేశారు.

అనేక శాస్త్ర పండితుల సలహాను తీసుకొని, అందరి మంచి చెడ్డలు ఆలోచించి దేవస్థానం ధర్మకర్తలు, దేవాదాయ శాఖాధికారుల సమ్మతితో నిర్ణయం చేస్తాను.

ఈ ప్రతిపాదన విషయమై దేవస్థానం వారికి సలహా ఇవ్వదలచిన ఈవాళ ఉదయం తిరుపతిలో మత వ్యవహారాల సలహా సంఘం సమావేశం దేవాదాయ శాఖా మంత్రి శ్రీ రుద్రరాజా రాజారెడ్డిగారి సమక్షంలో జరుగుతున్నప్పుడు. రేపు కూడా ఈ సమావేశం జరగవచ్చు.

శ్రీ వెంకటేశ్వరరావు ఈ సందర్భంలో తిరుపతి వెళ్ళారు. సలహా సంఘంలో శ్రీయుతులు ఉప్పులూరి గణపతిశాస్త్రి, వీడుపర్తి కృష్ణమూర్తిశాస్త్రి, ఓప్పల్లా చంద్రమౌళిశాస్త్రి, జనన్నాథాచార్యులు, అప్పిరెడ్డిపోలారి, సుబ్రహ్మణ్యం ప్రభృతులు సభ్యులు ఉన్నారు.

నిత్య తరలివచ్చే ఉన్న పంచదారయాన్ని అధికారుల సంతతికుడులో తృప్తికోసమార్యరాదని ప్రతిపక్షంలోని కొందరు సభ్యులు ఒకరు నిష్ఠురించి ఉన్నారు.

ఆగమశాస్త్ర పండితులను సంప్రదించి వారి అభిప్రాయం లేనిదే ఏమీ చేయజాలమని అధికారులు చెబుతున్నారు.

తుఫాన్ బాధితులకు సౌకర్యాలు:
గుంటూరుజిల్లాలో 10కోట్లుఖర్చు
కలెక్టర్ వెల్లడి: పసుమర్రు వద్ద వడ్డెర కాలనీకి ప్రారంభోత్సవం

విజయవాడ, మే 17: గుంటూరు జిల్లా పసుమర్రువద్ద రు.1లక్ష 12 వేలు ఖర్చుతో నిర్మించబడిన వడ్డెరకాలనీకి ఎం. ఎల్. ఎ. డి. పద్మనాభంగారు శ్రీ పి. టి. కె. మూర్తి యూత్ మధ్య ప్రారంభోత్సవం చేశారు. యూ కాలనీలో 78 కుటుంబాలకు పునరావాసం కల్పించబడింది.

ఈ సందర్భంలో సభకు అధ్యక్షత వహించిన జిల్లాకలెక్టరు శ్రీ ఏం. వెంకటరత్నం-జిల్లాలో ఒకకోటి రూపాయిల ఖర్చుతో 122 గ్రామాలలో మొత్తం 7652 యిండ్లు మొదలగున వర్షాల కోసం,పారిజన గిరిజన జాతుల కోసం నిర్మించబడుతున్నవని, తుఫాన్ బాధితుల సహాయార్థం తుగ్గునానిర్మాణ కార్యక్రమంతో పాటు యింకా యితర కార్యక్రమాలన్నిటిపైనా కలిసిపనిచేయాలని జిల్లాలో దాదాపు సగికోట్ల రూపాయిలు వ్యయ పరిచారని తెలిపారు.

సిఫ్ డిపార్టు ఐ. ఎల్. టి. డి. డైరక్టరు రమానందరావు ప్రారంభోత్సవం చేశారు.

సాంఘిక పరిశ్రమశాఖ డైరక్టరు శ్రీ ఎం. శ్రీనివాసులు సభ్యులను పరిచయపెట్టారు.

కాదనవాళ్ళు శ్రీ రత్నయ్య,శ్రీ జుచ్చయ్య, గారలు, మునిసిపల్ అధ్యక్షులు శ్రీ రామచంద్రం ప్రసంగించారు.

శ్రీ సుద్దిపెంటయత్నంవందనసమర్పణచేశారు.

తిరుపతి కాల్పులపై దర్యాప్తు
కలెక్టరు ఉత్తర్వు

తిరుపతి, మే17: పన్నెండేళ్ళక్రితం ప్రభుత్వోద్యోగం సంబంధించి మే 12వ తేదీన జరిగిన పోలీసు కాల్పులపై విచారణకు ఉత్తర్వు చేశామని చిత్తూరు జిల్లా కలెక్టరు శ్రీ రామారావు చెప్పారు. జిల్లా మేజిస్ట్రేటు పర్యవేక్షణలో ఆర్డీవోస్థాయి అధికారి ఒకరు విచారణ జరిపారు. తిరుపతి పట్టణంలో ఆందోళనగా తిరుపతి తిరిగి వెళ్ళే యాత్రికులు ఆటోరిక్షా స్టాండు దగ్గర సంఖ్యలో దేవుని దర్శనం జరిగే ఉద్దేశ్యంతో దేవస్థానంవారే ఈ ప్రతిపాదన ఆలోచిస్తున్నారని శ్రీ వెంకటేశ్వరరావు ముఖ్యమంత్రికి తెలియజేశారు.

ఆనాటి శాస్త్ర పండితుల సలహాను తీసుకొని, అందరి మంచి చెడ్డలు ఆలోచించి దేవస్థానం ధర్మకర్తలు, దేవాదాయ శాఖాధికారుల సమ్మతితో నిర్ణయం చేస్తాను.

ఈ ప్రతిపాదన విషయమై దేవస్థానం వారికి సలహా ఇవ్వదలచిన ఈవాళ ఉదయం తిరుపతిలో మత వ్యవహారాల సలహా సంఘం సమావేశం దేవాదాయ శాఖా మంత్రి శ్రీ రుద్రరాజా రాజారెడ్డిగారి సమక్షంలో జరుగుతున్నప్పుడు. రేపు కూడా ఈ సమావేశం జరగవచ్చు.

శ్రీ వెంకటేశ్వరరావు ఈ సందర్భంలో తిరుపతి వెళ్ళారు. సలహా సంఘంలో శ్రీయుతులు ఉప్పులూరి గణపతిశాస్త్రి, వీడుపర్తి కృష్ణమూర్తిశాస్త్రి, ఓప్పల్లా చంద్రమౌళిశాస్త్రి, జనన్నాథాచార్యులు, అప్పిరెడ్డిపోలారి, సుబ్రహ్మణ్యం ప్రభృతులు సభ్యులు ఉన్నారు.

నిత్య తరలివచ్చే ఉన్న పంచదారయాన్ని అధికారుల సంతతికుడులో తృప్తికోసమార్యరాదని ప్రతిపక్షంలోని కొందరు సభ్యులు ఒకరు నిష్ఠురించి ఉన్నారు.

ఆగమశాస్త్ర పండితులను సంప్రదించి వారి అభిప్రాయం లేనిదే ఏమీ చేయజాలమని అధికారులు చెబుతున్నారు.

ఉద్యోగులు ప్రభుత్వానికి పెన్నెముకవంటివారు
బేషరతుగా సమ్మె విరమించవలసిందిగా అటవీ శాఖమంత్రి శ్రీ సూర్యనారాయణరాజు విజ్ఞప్తి

విశాఖపట్నం, మే 17: రాష్ట్ర, దేశ ప్రయోజనాలకోసం ఉద్యోగుల ప్రయోజనాలకోసం సమ్మె చేస్తున్న ఎస్. జి. వోలు స్థానిక సంస్థల సిబ్బంది లేషరతుగా విధిపాటలకు పాల్పడ కావలసిందిగా అటవీ శాఖా మంత్రి శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు విజ్ఞప్తి చేశారు.

రాజకీయపక్షాలు రావచ్చు పోవచ్చు. అయితే రాష్ట్రానికి ఉద్యోగులు వెన్నెముకవంటి వారమని సిబ్బంది గుర్తించుకోవాలన్నారు.

దేశంలో అభ్యుదయకర కార్యక్రమాలపాలన నిర్వహణ పరిపాలనాయంత్రాంగంపై ఆధారపడి వుంది. వాలుగు కోట్ల ప్రజాసీమం ప్రయోజనాలదృష్ట్యా,పతన్మకుటంబంధించిన సమస్యను విడదాదాలని ఆయన అన్నారు. ఇలాంటి పై పరి ఉద్యోగుల ప్రాముఖ్యాన్ని పెంపుదల చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి వద్ద తన పలుకుబడిని వినియోగిస్తానన్నారు. జిల్లాలోని కోటూరుట్ల తదితర సమస్యలలో సమ్మె చేస్తున్న స్థానిక సంస్థల సిబ్బంది సహిపాటలను పాటించుకున్నారని మంత్రి చెప్పారు. కర్తవ్య నిర్వహణకు ఎస్. జి. వోలు పాటిస్తే తాను కృతజ్ఞులుగా ఉంటానని మంత్రి అన్నారు. (స్వ. వి.)

ప్రజావేటు కార్మికులచే రోడ్లు ఊడ్చేకార్యక్రమం
300 నుండిచే కొనసాగింపు

విజయవాడ, మే 17: విజయవాడ పట్టణంలో 15వతేదీనుండి ప్రజావేటుకార్మికులచే రోడ్లు ఊడ్చే కార్యక్రమం కొనసాగించబడింది. పోలీసు బందోబస్తులో ఈ కార్యక్రమం 15వతేదీ ఉదయం పున్నమిఘాట్ కొత్తపేటలో రోడ్లు భాగాలలో రోడ్లు ఊడ్చి మురుగు కాలువలు బాగుచేశారు.

14వతేదీ సాయంత్రం సంఘీభావంగా బాబాకొండయ్యగారు పాలు ఊడ్చి బాగు చేశారు.

ఈ కార్యక్రమములో సుమారు 300 మంది కార్మికులు పాల్గొనుచున్నారు.

ఉయ్యూరు అగ్ని ప్రమాదబాధితులకు ప్రభుత్వ సహాయం

ఉయ్యూరు, మే 17: ఈ నెల 15వ తేదీన ఉయ్యూరులో సంభవించిన అగ్నిప్రమాదములో ఇళ్ళు కోల్పోయిన 61 మందికి, ఒక్కొక్కరికి రూ. 50 చొప్పున నష్టపరిహారం మహాగోపాలు శ్రీ ఉ. దుర్గాప్రసాదరావు సంతరించారు. కృష్ణాజిల్లా కలెక్టరు సుబ్బారావు పేరిట చిట్టిలమ కూడా బాధితులకు పంచారు.

తుఫాన్ బాధితులకు సహాయం
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
మెడికల్ డిపార్టుమెంటు
నోటిఫికేషన్

విశాఖపట్టణము :— ఆంధ్ర మెడికల్ కాలేజి యందు మరియు గుంటూరు—గుంటూరు మెడికల్ కాలేజీయందు నడుస్తున్న ఈనిటరీ ఇన్‌స్పెక్టర్ల కోర్సునందు ప్రవేశములు 1971—72.

తేది 15—7—71 నుండి ప్రారంభింపబడు ఈనిటరీ ఇన్‌స్పెక్టర్ల కోర్సునందు ప్రవేశము పొందుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి.

ప్రాస్పెక్టస్ మరియు దరఖాస్తులకు అభ్యర్థులు ప్రిన్సిపాల్, ఆంధ్ర మెడికల్ కాలేజి, సుపరింటెండెంట్, విశాఖపట్నం—2 వారికి రు. 1 (ఒక రూపాయి మాత్రము) మనియార్డరు ద్వారా లేక కాలేజి ఆఫీసు కౌంటరు వద్ద చెల్లించి పొందిన రసీదులో దరఖాస్తు చేసి పొందవలెను. మని ఆర్డరు ఫారములో పెద్ద అక్షరములలో, అభ్యర్థి పూర్తి పేరు, అడ్రసు వ్రాయవలెను. మరియు మని ఆర్డరు కూపనులో ఈనిటరీ యిన్‌స్పెక్టర్సు కోర్సునకు అని కూడా వ్రాయవలెను. అభ్యర్థుల పేర్లు, అడ్రసులు స్పష్టముగా తెలియకున్నచో మని ఆర్డర్లు నిరాకరింపబడును, లేక అందుకొన్నచో పొరపాటు సంభవిస్తుంది. పోస్టేజి స్టాంపులలోనే, లేక పోస్టులు ఆర్డర్లతోను దరఖాస్తు పొరపాటులకై సంపదుడుఅభ్యర్థులు గుర్తించబడును.

ఎస్. ఎస్. ఎల్. సి. గాని లేక దానికి సమానమైన పరీక్షలయందుగాని ఉత్తీర్ణులై మొత్తముమీద 40శాతం మార్కులు పొంది 15—7—71 నాటికి 16 సంవత్సరం నుండి 23 సంవత్సరం వయస్సు నిండిన అభ్యర్థులందరు ఈ కోర్సునకు దరఖాస్తు చేయుటకు అర్హులు. యూనివర్సిటీ కోర్సులు చదువుచున్న అభ్యర్థులైన అభ్యర్థులు శానిటరీ ఇన్‌స్పెక్టర్స్ కోర్సునకు తీసుకొనబడరు.

దరఖాస్తు ఫారములు జాతీయోద్యమము ఆఖరు తేది 11—6—71 సాయంత్రం 5 గంటలు మరియు ఫీర్తీచేసిన ఫారములు అందుకొనుటకు ఆఖరు తేది 21—6—71 సా. 5 గంటలు. 21—6—1971 తేది తరువాత వచ్చినవి దరఖాస్తులు సమర్పించబడవు. ఆలస్యముగా దరఖాస్తులు చేరుటకు పోస్టల్ ఆలస్యములు కారణములైనచో సమర్థించబడవు.

(పి.వి.) రావు,
ఆంధ్ర మెడికల్ కాలేజి,
విశాఖపట్నం.

భారత ప్రభుత్వము
అటామిక్ ఎనర్జీ డిపార్టుమెంట్
న్యూ క్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్సు

ప్రకటన నెంబరు NFC/6/71: పై దరఖాస్తు నమూనాలు యీ క్రింద వివరించిన ఉద్యోగములకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ ఉద్యోగములన్నియు పూర్తిగా ప్రాజెక్టుకు సంబంధించినవి. అందుచేత, అవి తాత్కాలికమైనవి. ఈ పక్కన చార్టెడ్ ఉద్యోగములందు తమ పనులు సక్రమంగా నిర్వహించబడినట్లు కనుగొనబడిన అభ్యర్థుల విషయంలో వారిని ప్రాజెక్టు పనులు పూర్తిచేయబడగానే వారిని క్రమమైన ఉద్యోగములందు నియమించబడు విషయము ఆలోచించబడగలదు. దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరు తేది: 1971 మే 25.

మెకానికల్ ఇంజనీరింగ్ సర్వీసెస్

1. అసిస్టెంట్ ఫోర్మన్: జీతము: రు. 250—15—475. కనీసార్హతలు మరియు అనుభవము: ఎస్. ఎస్. ఎల్. సి. మరియు అందుకు సమానము. ఆటోమొబైల్ పరికరములు, బ్యాటరీలు, ప్రెసెస్, కంప్రెసర్లు, స్పేర్‌పార్టులు, వగైరాలను, పేరుగలయేదైన పారిశ్రామిక సంస్థలందు సూపర్‌వైజరీ కపాసిటీలో పెయింటింగ్‌ను చూచుకొనుటయందు కనీసము ఆరు యేండ్ల అనుభవముతో మొత్తం 14 యేండ్ల అనుభవము లేక ఎస్. ఎస్. సి. లేక దానికి సమానము మరియు ఒక యేడాది పుత్తి సర్టిఫికేటు మరియు 12 యేండ్ల అనుభవము—అందులో ఆరు యేండ్లు సూపర్‌వైజరీ హోదాలో పంపులు, బ్యాటరీలు, ప్రెసెస్, కంప్రెసర్లు, పైపు లైనులు, వగైరాలను దేని పేరుగల పారిశ్రామిక సంస్థయందుగాని పెయింటింగ్‌ను చేయుటందిన అనుభవము.

2. టెక్నీషియన్—బి (మెకానికల్ ఫిట్టర్స్) జీతము రు. 130—5—175. కనీసార్హతలు మరియు అనుభవము: ఎస్. ఎస్. సి. లేక దానికి సమానము మరియు పైపులు, కెమికల్/మెటలర్జికల్ ఇండస్ట్రీస్‌నందు పెయింటింగ్ మరియు పైపు లైనులు పెయింటింగ్‌ను పనులందు కనీసము 6 యేండ్ల అనుభవము. కటింగ్, పైల

హరిజనవాడలకు విద్యుత్ సదుపాయాలు

ఫ్యాక్టరీ ఆ రవరం' కాలనీ సభలో కె. ఎస్. రావు హామీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 17: "హరిజన వాడలలోని పేదలకు విద్యుచ్ఛక్తి, దీపాల ఏర్పాటు వారి ముఖ్యమైన, వాటి ఏర్పాటుకు అగు ఖర్చును కేంద్రమే భరించాలని ప్రధానికి రాస్తాను. ఈ విషయమై పరిశ్రమల శాఖామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతో కూడా మాట్లాడుతాను. గ్రామాల మీద ఆధారపడి బాటి అభివృద్ధికి అన్ని విధాలా తోడ్పడిన వాడే అన్ని స్థాయిలలోను అభివృద్ధి సమస్యలు అంటూ కేంద్ర విద్యుత్ శాఖా మంత్రులు డాక్టర్ కె. ఎల్. రావు కృష్ణాజిల్లా, కంచికచర్ల పంచాయతి సమితిలోని 'పేరి అమరావతి' గ్రామంలో రు. 1,09,500ల ఖర్చుతో 48 హరిజన కుటుంబాల వారికి నూతనంగా నిర్మించిన కర్మాగారాలయం కాలనీ కి జరిగిన ప్రారంభోత్సవ సభలో తెల్పారు.

ఈ కాలనీకి శ్రీ రావు ప్రారంభోత్సవం చేసిన తరువాత, పంచాయితీ భవనానికి కూడ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో కేంద్ర విద్యుత్ శాఖ సహాయమంత్రి (శ్రీ కె. బి. కాటికరి అధ్యక్షత వహించారు. మండల అధ్యక్షులు శ్రీ చింతా వెంకటేశ్వర రావు, సర్పంచ్ శ్రీ పల్లబర్తి కోటేశ్వరరావు మంత్రి ప్రభృతులకు స్వాగతం చెప్పారు. శ్రీ కురిలే తమ ప్రసంగంలో, దేశంలో ఏ మారు మూల ప్రాంతం చూసినా వెనుకబడిన వర్గాలు హరిజనులు అసంఖ్యాకంగా ఉన్నారని, వారందరి అభ్యున్నతికి పారిశ్రామిక కృషి సాగిలా లేని, తాము కూడా మేడ కుటుంబంలో పుట్టి క్రమేణా పైకి వచ్చిన వాడనేనని అనటూ హరిజనుల సమస్యలను చదివించి విజ్ఞానవంతులు చేయాలన్నారు.

శాసనసభ్యుడు శ్రీ అడ్డమల్లి సూర్యనారాయణరావు, కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ లేపాల బుచ్చిరామప్రసాద్ ప్రసంగించారు. కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ ఎస్. ఎ. నిండి ప్రసంగిస్తూ ఇప్పుడు జరిగిన ఈ కాలనీ నిర్మాణం ప్రారంభ దశ మాత్రమేనని, దశలవారీగా ఇతర అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని, ప్రజలు సహకరించారు జరిగిన కాలనీ నిర్మాణ కృషి చూసినట్లే, ఇతర కార్యక్రమాలు కూడా చూస్తారని అన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి మాట్లాడుతూ, ఇలాటి పథకాలకు గ్రామ పెద్దలు సంపూర్ణంగా పని చేసినవారు సఫలీకృతమవుతాయని, ఇలాటి కాలనీల నిర్మాణం అయిన ప్రాంతాలలోని హరిజనులకు పాలకేంద్రాల కేంద్ర పథకం క్రింద బర్రెలు కొనుక్కోటానికి ఇస్తు పోగా అప్పుపడ్డ డబ్బులు చెల్లించాలన్నారు.

సర్పంచ్ శ్రీ కోటేశ్వరరావు ప్రసంగిస్తూ, ఏ సౌకర్యమూ లేక మారుమూలన ఈ గ్రామానికి కనీసం రవాణా సౌకర్యమైనా కల్పిస్తే, పట్నం వెళ్లి, ముసేరు నదిలోని మంచి నీళ్లు అయినా అమ్ముకుంటాము, లేదా పాలు అయినా అమ్ముకుంటాము అని అన్నారు, ఈ వాడ శంకుస్థాపన చేసిన పంచాయితీ భవనానికి కలెక్టరు రు. 2,500 ల మ్యాచింగ్ గ్రాంటుగా మంజూరుచేయించాలని, గ్రామానికి విద్యుచ్ఛక్తి, పాలకుల ఏర్పాటు చేయించాలని కోరారు. ఇందుకు మ్యాచింగ్ గ్రాంటు ఇచ్చుటకు కలెక్టర్ తన సంసిద్ధతను ప్రకటించారు. పాలకుల అవసరాలకి క్రిస్టియన్ పరిశోధన సంస్థ వారు అంగీకరించారు. గ్రామంలో విద్యుచ్ఛక్తి ఏర్పాటు కనుక పట్నాలపై ప్రస్తుతం హరిజనులు పోగు చేస్తున్న 25 ఎకరాలకు నీటి సరుపరాయము, మన ప్రాంతం సందర్శించడానికి వచ్చిన పోలీసుమంత్రి శ్రీ కురిలే గౌరవార్థం తొండలరేగే మండూరు అయి అడులు జరిగే లాగున కృషి చేస్తాను అని డాక్టర్ కె. ఎల్. రావు హామీనిచ్చారు. రోడ్డు నిర్మాణానికి మంత్రి అధ్యక్షులు హామీనిచ్చారు.

ముసేరు నదికి ఎదురు గట్టున్న ఉన్న 'పేరి అమరవరం' గ్రామం గతంలో సచ్చిన నదిలకు తుడుచుకు పోగా, 48 హరిజన కుటుంబాలకు చెందిన 300 మంది నిమిత్తంగా వీలుగా 4 ఎకరాల 50 సెంట్ల స్థలంలో రు. 10,95,00 ల ఖర్చుతో పద్మావతి యిరువు పేరున కాలనీని నిర్మించారు.

రాజకీయ ఆర్థిక తీర్మానం ఆమోదం

కమతాల పరిమితిపై సవరణకు సంస్థా కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. ఏకగ్రీవ సమ్మతి

ముస్సీనగర్, మే 17: సంస్థా కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. సమావేశం నిన్న సాయంకాలం ఆర్థిక రాజకీయ విషయాలపై తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ సవరణలు సహజంగా అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప చదివారు.

అవసరమైన చోట్ల భూ కమతాలపై గరిష్ఠ పరిమితిని తగ్గించాలి అని, రాష్ట్రాలలో భూసంస్కరణ చట్టాలను పటిష్టం చేయాలని అందులో అనులు చేయాలని శ్రీ మహాభాయ్ రోజీయా సవరణ ద్వారా కోరారు.

అతిముఖ్య సవరణలన్నీ ఆమోదించుకో బడినవి.

శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి ప్రతిపాదిస్తూ యీ తీర్మానంపై 9 గంటల సేపు సుదీర్ఘమైన చర్చలు జరిగాయి.

తీర్మానం పై చర్చకు సమాధానం చెబుతూ శ్రీ గురుపాదస్వామి కార్యవర్గం వారు యీ చర్చలో పాల్గొన్న సభ్యులు చేసిన సూచనలను శ్రద్ధతో గుర్తుంచుకొంటుంది అని అన్నారు.

(పణలో కమిటీలు జిల్లా కమిటీలు పార్టీని ఎదుర్కొంటున్న సమస్యలను తీవ్రంగా పరిశీలించి కార్యవర్గానికి సూచనలు యివ్వాలని శ్రీ గురుపాదస్వామి అన్నారు.

సంస్థా కాంగ్రెసు భవిష్యత్తులో గొప్ప చరిత్రాత్మకమైన పాత్ర వహించనుందని పునరుద్ఘాటించిన పార్లమెంటరీ వ్యవహారాలలోను, పార్లమెంటులోనూ వ్యవహారాలలోను పార్టీ అనుసరించదగిన విధానాలను పొందిక చక్కగా కుదుర్చుకోవాలి. సంస్థా కాంగ్రెసు అభివృద్ధి నిరోధక దుష్టపథం గల పార్టీ అనుకూలురు పూర్తిగా పారిపోయి పడుతున్నారు. కాని మన పార్టీ సజీవమైన పద్ధతి కార్యక్రమాలను చక్కగా నడి పున్నది. దీనిని తప్పించుకోవడమనేప్రసక్తి లేదు అని శ్రీ గురుపాదస్వామి అన్నారు.

రెండు కాంగ్రెసు పార్టీల ఐకమత్యం నాదాన్ని ప్రస్తావించి, అట్టి ఐకమత్యం కోరే వారు ఆత్మవిశ్వాసాన్ని ప్రకటిస్తున్నారు అని విమర్శించారు. ఈ ఐకమత్యం అనేది మన పార్టీలో మనలో మనకే కావాలి. దీని పైన మన దృష్టి కేంద్రీకరించాలి తప్ప రెండు పార్టీల కలయిక అనే భూతాలకి యీ సమావేశంలోనే స్వస్తి పలకాలి అని శ్రీ గురుపాదస్వామి ఉద్ఘాటించారు.

శ్రీ జానూలాయ్ వీనాయ్ మధ్యప్రదేశ్ చర్చలో పాల్గొంటూ, ఈ కొత్త అధ్యక్షులు తమకు సలహా సూచనలు యిచ్చేటందుకు పెద్దలు సభ్యులుగా గల ఒక సలహా మండలిని ఏర్పాటు చేయాలి అని, కార్యవర్గంలో యువకులకు అవకాశం యివ్వాలని సూచించారు.

యువజన యువతులు పార్టీ అభియానాలు అమలు చేయడంలో తమ విశ్వసనీయతను పద్ధతిలో (పవర్తిస్తున్నప్పుడు దేశంలో (ప్రజాస్వామ్యం ఏ విధంగా పరిఢిల్లుతుంది అని అయన అన్నారు.

డా. సుశీలా నయ్యర్ మాట్లాడుతూ, శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ జగజీవన్‌రాం, శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌లపై (కమశిక్షణా చర్య తీసుకోకపోతే పొరబడినట్లు తీవ్రంగా విమర్శించారు. సంస్థా కాంగ్రెసు ప్రతిపక్షంగా ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలి అన్న వారంతో అవి ఏకీభవించాలి. ఐకమత్యం విషయం (ప్రస్తావించి, అలాంటిది కావాలనుకున్నవారు అది పొందవచ్చండి కాని పార్టీలో ఉన్నవారు పార్టీలో ఉన్నంతవరకు (కమశిక్షణ అవలంబించాలి అని అన్నారు.

శ్రీ యస్. ఎస్. మిశ్రా (ప్రధానమంత్రి శ్రీమతి యిందిరాగాంధి 1975—76 నాటి (ప్రజలకు కనీసావసరాలను కల్పించి తీరాలన్న ముఖ్యమైన అంశాన్ని వెనుకకు తోసివేశారు అన్నారు. పేదరికాన్ని వ్యతిరేకంగా తీసుకొనే చర్యల విషయంలో పార్లమెంటులో తాము కేంద్ర (ప్రభుత్వంతో సహకరిస్తాము అన్నారు. కాని కొత్త కాంగ్రెసు పేదరికాన్ని, నిరుద్యోగాన్ని తొలగించలేదు. అన్న విషయం తమకు స్పష్టంగా తెలుసును అన్నారు.

పార్టీ అధ్యక్షులు ఒక కొత్త బృందాన్ని ఎన్నికచేసి 10 రోజులలోపు దేశంలోని సమస్యలను పరిశీలించి చర్యలకవలసిన వారికి ఆదేశాలను యివ్వడం మూడు రోజులలో ఒక కార్యక్రమం ముసాయిదా తయారు చేయాలి అని శ్రీ మిశ్రా సూచించారు.

(ప్రభుత్వరంగంలో ఉన్న పరిశ్రమలు లాభసాటిగా నడి చేసేటందుకు కొన్ని సూచనలు చేయాలని సంజాత్ సమ్మేళనం శ్రీ భోగీందర్‌సింగ్ అన్నారు.

సుపోర్ట్రిస్టు సభ్యుడు శ్రీ ఎస్. ఎస్. కాపికాల్ కార్మిక వర్గాల విశ్వాసానికి పార్టీ కృషి చేయాలి అన్నారు.

కలకత్తా నుంచి ప్రధాని ఢిల్లీ ప్రయాణం

గవర్నర్ (ప్రభుత్వాల ఏర్పాటు

కలకత్తా, మే 17: అస్సాం, త్రిపురా, పశ్చిమ బెంగాల్‌లలోని కాంగ్రెసుల శిబిరాలను సందర్శించిన అనంతరం (ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న సాయంత్రం అక్కడ నుంచి ఢిల్లీకి తిరుగుదారి వెళ్లారు.

(ప్రధానమంత్రి వెంట బంగ్లాదేశ్ నేషనల్ యక్షన్ సమితి అధ్యక్షులు, పశ్చిమ బెంగాల్ మాజీ గవర్నరు అయిన కుమారి పద్మజా నాయుడు, కేంద్ర విద్యామంత్రి శ్రీ సిద్ధార్థ శంకరరే ఉన్నారు.

నిమాహాశయంలో శ్రీమతి గాంధీకి బెంగాల్ గవర్నర్ శ్రీ ఎస్. ఎస్. ధావన్, ఆయన సతీమణి, ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ, ఉపముఖ్యమంత్రి శ్రీ జి. ఎస్.నుహార్ సింగ్‌లు వెళ్లారు.

ఢిల్లీకి (ప్రధాని అగమనం

న్యూఢిల్లీ, మే 17: అస్సాం, త్రిపురా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలో రెండురోజుల పాటు పర్యటించి కాంగ్రెసుల శిబిరాలను తిలకించిన (ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న రాత్రి ఇక్కడకు తిరిగి వచ్చారు.

పేడకూలి బావిలో పడిన 13 మంది మునక

ఫ్రాన్స్‌లో దుర్ఘటన

జెయిన్స్, ఉత్తర ఫ్రాన్స్, మే 17:— ఈ పట్టణంలోని సాకిన్ అనేచోట మెట్టగుర్రి గ్రామం మంచిదరం పేడకూలి పేడదొడ్డు ఉన్న 13 మంది పెళ్లివారు, క్రింద ఉన్నవారితో పడి మునిగిపోయారు. వారిలో ఎనిమిది మంది గాయపడ్డారు.

పెళ్లివారు ఇక కొద్ది దూరంలో ఎండుకు బయలుదేరి పేడతారగా ఈ (ప్రమాదం సంభవించింది.

మృతులలోపలు వెలికి తీసేందుకు అగ్ని మాపక దళం వారు నూతిలోని నీరు తోడి వేయవలసి వచ్చింది. మునిగిపోయిన వారలో ఒకరిని అస్వస్థతతో తీసుకు వెడుతుండగా దారిలో మరణించారు.

సంస్థాకాంగ్రెసు కార్యక్రమాల (ప్రచారానికి నాయకుల పర్యటన

ఎ. ఐ. సి. సి. లో నిర్ణయం:

ముస్సీనగర్ సమావేశాలు సమాప్తం

ముస్సీనగర్, మే 17: (సజాస్వామ్య సోషలిజం అదే లక్ష్యప్రాధాన్యత పార్టీని నడిపించాలనే కృతనిశ్చయత్వం నాయకులు వ్యక్తం చేయుటంతో, సంస్థా కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. సమావేశం నిన్న ఇక్కడ ముగిసింది. కొందరు విమర్శకులు ఆశించినట్లుగా పార్టీలో చీలికకు దారితీసే పోరుడి ఏదీ ఈ సమావేశంలో వ్యక్తం కాలేదు.

ఈ కృత నిశ్చయత్వానికి శ్రీ సాదిక్‌అలిని శ్రీ నిజలింగప్పకు వారసునిగా కాంగ్రెసు అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవటం ఒక చిహ్నంగా భావించబడుతున్నది.

శ్రీ సాదిక్‌అలి స్వయంగా చెప్పినట్లు మూడు వాలుగు వెలపాటు తాత్కాలిక అధ్యక్షుడుగా మాత్రమే అయిన వుండటం జరిగినా, సమ్మూరు, గుజరాత్ అసెంబ్లీలకు ఎన్నికల దృష్ట్యా రాయన్న గట్టు నేలబడుట్టి మంచి ఎన్నిక జరిగిందని పార్టీ వర్గాల వారు అభిప్రాయపడుతున్నారు.

పృథ్వీ నాయకుడు శ్రీ సాదిక్‌అలికి వున్న విస్తృతమైన అనుభవం ఎన్నికల కు పార్టీని సిద్ధం చేసేందుకు బాగా తోడ్పడగలదని భావించబడుతున్నది. కడచిన మార్చి నెల లోక్‌సభ ఎన్నికలలో యితర పార్టీలతో పాటు పరిస్థితి నిర్మాణం జరిగిన దృష్ట్యా ఇప్పుడు స్వయంగా తీటికి నిలబడాలని పార్టీ విజ్ఞప్తి యిరచటంతో, పార్టీని ఎన్నికలకు సిద్ధం చేయటం అనేది (ప్రధానంగా ఆపనిరం అవుతున్నది.

రానున్న గడ్డు రోజులలో పార్టీ కార్యకర్తలు అనుసరించవలసిన మార్గాన్ని రాజకీయ ఆర్థిక తీర్మానంలో నిర్దేశించారు. పార్టీని పునర్నిర్మించి 1967 సంవత్సరపు పూర్వం పార్టీకి వుండిన (ప్రతిష్ఠను పునరుద్ధరించుటకు పై తీర్మానం దోహదం చేయగలదని సీనియర్ నాయకులు భావిస్తున్నారు.

ఈ తీర్మానం అనుసరించి తీర్మానంలో పేర్కొన్న పార్టీ కార్యక్రమం గురించి (ప్రజలకు తెలియచేసేందుకు దేశంలో వివిధ (ప్రాంతాలలో నాయకులు పర్యటిస్తారు. వచ్చే 6 నెలల్లో రాష్ట్ర అసెంబ్లీలకు జరిగే ఎన్నికల ముందు పర్యటన జరపటం నాయకులు (ప్రధాన కర్తవ్యంగా వుంటుంది. ఈ పర్యటన సందర్భంలో జాతీయకర్తల స్థాయిలో పార్టీని పటిష్టం చేసి, సాధ్యమయినంత ఎక్కువ విస్తృతం గా వుండే (ప్రతినిధి సు పార్టీకి కల్పించేందుకు నాయకులు చర్యలు తీసుకోగలరు.

పార్టీకి మంచి భవిష్యత్తు ఉన్నదని అవి సూచన అధ్యక్షులు శ్రీ సాదిక్‌అలీ, పాత అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఉభయులూ అన్నారు.

కొత్త కాంగ్రెసులో ఏకం కావాలనే మాట నలను గట్టిగా నాటుతున్నట్లు (ప్రకటించటం కూడా యీ సి. ఐ. సి. సి. సమావేశంలో పేర్కొనడాన విశేషం. అయితే, (ప్రజాకార్యక్రమాలు అదే పరిమితమై పరంగలో మాత్రం కొత్త కాంగ్రెసులో మారకంచటకు పార్టీ సమాయత్తంగా ఉన్నట్లు వ్యక్తం అయింది.

యువకుల అభిప్రాయాలను మన్నించేందుకు, తాము ఎన్నిక జరగవలసిన పదవులకు నిలబడతామని పార్టీ వృద్ధనాయకులు స్వస్థం చేసి, పార్టీకి మార్గదర్శకత్వం వహించవలసి తమ లక్ష్యమని గట్టిగా నిశ్చయం చేశారు.

విజయానికి పదవీ నిరాణ కావలసిన శ్రీ నిజలింగప్ప, సతాకాన్వేషణ సందర్భంలోనే ఆ విషయమై అభిప్రాయాన్ని గట్టిగా (ప్రకటించారు.

నిన్నరాత్రి 8 గంటలకు కొంచెం ముందుగా సమావేశం ముగిందటుకు పూర్వం రెండు అధికార తీర్మానాలు సమావేశం పరిశీలించింది. వీటిలో ఒకటి శ్రీ ఎల్. పి. సింగ్ (మహారాష్ట్ర) ఆర్థిక కార్యక్రమం గురించి (ప్రతిపాదించింది. శ్రీ కె. ఎమ్.మజ్రా హ్మాన్యం (తమిళనాడు) పట్టణాల విధానాలపై (ప్రతిపాదించింది రెండవ అధికార తీర్మానం.

ఎక్కువ అవసరాలు ఉన్న వారి సమస్యలకు ఎక్కువ (ప్రాధాన్యత, తక్కువ అవసరాలు ఉన్నవారి సమస్యలకు తక్కువ (ప్రాధాన్యం ఇచ్చే ఆర్థిక కార్యక్రమాన్ని పార్టీ ఏర్పరచి నిమిత్తం ఒక కమిటీని ఏర్పరచాలని, పై వాటిలో మొదటి తీర్మానం నిర్దేశిస్తున్నది.

మొత్తం 40 అధికార తీర్మానాలలో 14 తీర్మానాలు అధ్యక్షులు పరిశీలనకు సంపటం జరిగింది.

పార్టీ నిబంధనావళి (ప్రకారమే నా ఎన్నిక జరిగింది

సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నిక అయిన శ్రీ సాదిక్ అలీ వివరణ

ముస్సీనగర్, మే 17: సంస్థా కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ సాదిక్ అలీ, తమ ఎన్నిక నిబంధనావళి (ప్రకారమే జరిగినదని, అయితే కొత్తగా నుంచోన అధ్యక్షుని ఎన్నుకొనుటకు (ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని తాము చేసిన సూచన తమ వ్యక్తిగతమైన కోర్కె అని తెలియజేశారు.

తమ ఎన్నికకు దారితీసిన పరిణామాల గురించి సమగ్రంగా తమకు తెలియదనీ అయితే అందరికీ ఆమోదయోగ్యంగా వుండే అభ్యర్థిని నిర్ణయించటానికి కొంత యిబ్బంది అయిన మాట వాస్తవమేనని శ్రీ సాదిక్‌అలీ అన్నారు.

శ్రీ సాదిక్‌అలీ విలేకరులతో మాట్లాడుతూ, యీ ఉన్నత పదవీ బాధ్యత తాము అంగీకరించాలని (ప్రతినిధులు (డెలిగేట్స్) అభిప్రాయపడ్డారని, రెండు రోజులముందు శ్రీ నిజలింగప్ప తమ సహచరులతో జరిపిన సమావేశాలలో యీ అభిప్రాయం కలిగిందని శ్రీ సాదిక్ అలీ తెలియజేశారు.

అధ్యక్ష పదవిని అంగీకరించటానికి తమకు ఇష్టం లేదు అనేది నిజమే నని, సహకారులయిన యీ పదవికి అంగీకరించి పుంటే తాము సంతోషించి పుండేవారమని శ్రీ సాదిక్‌అలీ అన్నారు.

తమకు ఇష్టం లేక పోవటం వలన, కేవలం యీ పదవిని తాత్కాలికంగా మాత్రమే బస్తుకొంటున్నట్లు ఎ. ఐ. సి. సి. కి తెలియచేశామనీ, నేను తాత్కాలిక అధ్యక్షునిగానే వుండబోతున్నట్లుటికీ దీనిని సమగ్రమైన ఎన్నికగానే ఎ. ఐ. సి. సి. భావించింది అని శ్రీ సాదిక్‌అలీ అన్నారు.

తాత్కాలిక అధ్యక్షుడుగా ఎందుకు పుండగోరుతున్నారు? అని అడుగగా ఎంతోకాలంగా తాను ఎ. ఐ. సి. సి. కార్యాలయంలోనే వుంటున్నామనీ, ఆ పదవిలో వుండే కాలంలో ఎంత చేయవచ్చును కాని చాల కాలం పదవిలో వుండేట్లయితే అయిదులో పున్నట్లు అనిపిస్తుంది. ఇలువంటి అభిప్రాయం కలగటం వలననేనాకు సేవ్చేయవుండాలని నేనూ అభిప్రాయపడుతున్నాను అని అయన అన్నారు.

అధ్యక్షునిగా తమ తక్షణ కర్తవ్యం సంస్థను పునరుజ్జీవింపచేసి వివిధ స్థాయిలలో సంస్థ కృషిని పటిష్టం చేయటం అని శ్రీ సాదిక్‌అలీ వివరించారు.

పార్టీ వ్యవస్థకు, నిధులకు సంబంధించి ఆరుగురు కార్యదర్శులూ, రెండు డజన్ల సమగ్రమైన నివేదికలు తయారు చేశారని నిన్న సాయంకాలం వాటిపై కొంత మటుకు చర్చ జరుపబడుతుందనీ, ఆ తర్వాత సమగ్రంగా చర్చించటం జరుగగలదని శ్రీ సాదిక్ అలీ తెలియచేశారు.

నా కాంగ్రెస్ కమిటీ యీ నివేదికలను (ప్రముఖంగా పరిగణించి నాటి గురించి చర్య తీసుకోగలదని నా ఆశాభావం అన్నారు.

ఇటీవల మధ్యంతర ఎన్నికలు (ప్రత్యేక సంతర్పణ శక్తియుతులైన యువకులు చాల మంది పున్నారని ఋజువు చేసాయి. సంస్థను పటిష్టంగా నిర్మించటంలో వారిని వినియోగించుకోవచ్చును అని అయన అన్నారు.

సంస్థా కాంగ్రెసు పార్టీకి, కొత్త కాంగ్రెసు పార్టీకి, యితర అనిత పార్టీలకు కార్యక్రమాలు, విధానాలలో తేడా ఏమీలేనప్పుడిని అని అడ్గగా, సంస్థా కాంగ్రెసు, కొత్త కాంగ్రెసు, జనసంఘం, స్వతంత్ర వంటి (ప్రజాస్వామ్య పార్టీలమధ్య కార్యక్రమాలు విధానాలలో పెద్దగా తేడాలు పుండవనీ, అయితే కొన్ని తేడాలు మాత్రం కలవనీ అన్నారు.

సంస్థా కాంగ్రెసు, జనసంఘం, స్వతంత్ర పార్టీల మధ్య భేదం ఏమీ లేదని చెప్పటం పూర్తిగా సరిపోనిదిఅయిన సృష్టించేశారు.

"ఈ తేడాలు (ప్రజలు యిష్టపడినదు అర్థం చేసుకొంటున్నారు అని అన్నారు.

రాష్ట్ర శాసన సభలకు జరిగే 1972 వచ్చేసారి (ప్రధానంగా ఎదుర్కొనవలసిన ముఖ్య కర్తవ్యాలలో ఒకటి అని శ్రీ సాదిక్ అలీ అన్నారు.

ఎన్నిక అయిన సభ్యులందరూ, కొత్త కార్యవర్గంలో సభ్యులుగా పుంటారనిఆయన స్పష్టం చేస్తూ, ఢిల్లీ వెళ్ళి, సహచరులతో సంప్రతించిన మీదట, మిగిలిన వారి పేర్లను (ప్రకటించగలమని పేర్కొన్నారు.

ఎన్నిక అయిన సభ్యులు: శ్రీయుతులు. ఎ. బి. గుప్తా, ఎస్. నంజప్పరెడ్డి, శ్రీమతి సుచేతాకృపలాని, డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్, శ్రీ హితేంద్ర దేశాయ్, శ్రీ ఎస్.ఎస్. మిశ్రా.

కరూర్ లేదా కృష్ణగిరి నుంచి లోక్‌సభకు సుబ్రహ్మణ్యం పోటీ

కోయంబతూరు, మే 17: కేంద్ర (ప్రణాళికల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కరూర్ (తిరుచ్చిజిల్లా), నుంచిగాని, కృష్ణగిరి (ధర్మపురి) నుంచిగాని లోక్‌సభకు పోటీ చేస్తారు.

ఈ విషయమై మూడు రోజులలో నిర్ణయం జరుగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

కొత్త (ప్రణాళికా సంఘ సభ్యులు

వారం రోజులలో పకటన

కోయంబతూరు, మే 17: కొత్త (ప్రణాళికా సంఘం సభ్యుల పేర్లను వారం రోజులలో (ప్రకటించకం జరుగుతుందని కేంద్ర (ప్రణాళికల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ చెప్పారు.

సంఘంలో సమారు ఐదుగురు సభ్యులు ఉంటారనీ, విద్యాసంస్థల నుంచి వేసుకునే ఈ ఐదుగురు సభ్యులు అయా విషయాలలో నిష్ణాతులై నవారై ఉంటారనీ కూడా అయన పత్రికా విలేకరులకు తెల్పారు.

సర్కారావుపేటలో పారిశుద్ధ్యం నిర్వహణ

ఆటంకం కలిగిన 72 మంది పనివారి నిర్బంధం

సర్కారావుపేట, మే 17: పట్టణంలో పారిశుద్ధ్యం పని నిర్వహించడానికి బయట ప్రాంతంనుండి 40—50 మంది కూలీలను తీసుకువచ్చి మునిసిపాలిటీవారు పని శుభ్రపరచడానికి మొదలు పెట్టారు.

సమ్మె చేస్తున్న 72 మంది స్థానిక పారిశుద్ధ్యం పనివారు రోజువారి కూలీలు పని చేయడానికి ఆటంకం కలిగించగా వారిని నిర్బంధంలోకి తీసుకువ్వారు. యింకా విడుదల చేయలేదు.

కొంతమంది ఎస్. జి. ఒ. లు కూడా ఆటంకం కలుగచేయ దుర్బుద్ధంగా పారిపోలు వారి పనివిడదగొట్టారు. తరువాత వీరులు బలవంతం చేసి కార్యక్రమం సాగింది.

కొట్లాటలో ముగ్గురి మృతి

కడపజిల్లా (గామంలో సంఘటన

కడప, మే 17: (ప్రొద్దుటూరు తాలూకా రాజంపేట పోలీసు పరిధిలోని చెన్నూరాజు పల్లెలో యిరువర్గాల వారి మధ్య జరిగిన కొట్లాటలో యిద్దరు అక్కడికక్కడే మరణించారు. మరొకరు ఆసుపత్రికి చేరుతరువాత మరణించారు. భూమి సంబంధమైన వివాదంలో ఇరువారం కొట్లాట జరిగింది.

NSF

టెండరు నోటీసు

ఎరియేటెడ్ వాటర్ ప్లాంట్ అమ్మకము

ఈ క్రింద వివరించిన దానికి సీలువేసిన టెండర్లు ఈ కార్యాలయమునకు 31—5—1971 తేది లోగా అందునట్లు కోరబడుచున్నవి.

ఒక గంటకు 40 డజన్ల బాటిల్స్ ఉత్పత్తి చెయుగల పార్ట్ బ్రాండ్ క్రియుస్ కార్బొనేటింగ్ బాటిల్ ఫిల్లర్ యుక్క యూనిట్ బిజిటి మరియు వాటర్ పిటింగ్, బాటిల్ వాషింగ్ పగయిరా యానిట్లతోపాటు అమ్మకమునకు లభించును. ఇతర వివరములు ఈ క్రింద తెలియువర్గిన ఆఫీసులో లభించగలవు.

స్టోర్స్ అండ్ పర్చేస్ మేనేజర్,
ది నిజాం షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్,
షక్కర్‌నగర్ పి ఒ., నిజామాబాద్ జిల్లా (ఆంధ్రప్రదేశ్)

ఐత్వారి, కర్నూలు మరియు హైదరాబాద్ ఏలాపు ననుసరించి రాక

మీ జబ్బులకు నిండుగా కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ

వైద్య నాడీ పరీక్షతో నిదానించండి

ఐత్వారి: 18మే, 7—30 నుండి 4వరకు. మీనాక్షి లాడ్జి, బెంగుళూర్ రోడ్, పోస్ట్: 362.
కర్నూలు: (తిరుగు వెళ్ళు ప్రయాణములో) 19 మే ఉ: 7—30 నుండి సా: 5 వరకు ఉడ్‌లాండ్స్ హోటల్. పోస్ట్ 220.
హైదరాబాద్: (తిరుగు వెళ్ళు ప్రయాణములో) 20 మే ఉ:7—30నుండి మ:1—00 మరియు సా:4—00నుండి 7—00వరకు తాజమహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్, పోస్ట్: 40181.
నివిషంకూడా అలవ్యం కాకుండుటకై వీరు నివాసంలోనే ప్రయాణము ఛేయుదురు. పై పెద్యాలు గుర్తించి వారి అమోఘ వైద్య సలహాలు పొందండి.
*సుందరజబ్బులు *వరముల దవుర్బల్యము *విపరీతములు *జీర్ణశయ వ్యాధులు *మతిభ్రమ *మూర్ఛ *అతిమూత్రము *శ్వేతకుష్ఠ *భగందరము *ఉద్భవము *మూలశంఖ *తుంటి నొప్పులు వగైరాలవంటి మొండి వ్యాధులకన్నింటికి.

KALPA PHARMACY,
Navaratna Chowk, Jullundur City.
K.P-NP 17F

హెచ్చరిక

రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్
నెం 257446

ఇందుకు సంబంధించిన వారి కందరకు తెలియునది ఏమనగా:— (పక్కన చూపబడిన (ట్రేడ్ మార్క్ 1958 (ట్రేడ్‌మార్కులు చట్టం మార్క్స్ నియమాలు (ప్రకారము 257446 నెంబరుతో 24 వ తరగతిలో యీ క్రిందగల వస్త్రములు పేరు మీద నల్లు, లాంగ్‌క్లాత్, ధోవతులు, గాజా (చలువచేయని) మరియు పీస్ గూడ్సులకై రిజిస్ట్రేషన్ కాబడినదని తెలియజేయడమైనది.

ఎస్. ఎస్. ఎస్: పొక్కలింగం చెట్టియార్ & కంపెనీ, (దేవిక మిల్స్ డిపో),
పోస్టు బాక్సు నెం: 186,
93, ఈశ్వరన్ కోయిల్ వీధి, పోర్క్, ఈరోడ్—1.

పై రిజిస్ట్రేషన్ ఖరారైనది. దాని విషయమై ఎట్టి క్లెయిములు, తిమి చేయుటలు, లేక సరతులు ఉండవు.

కాబట్టి యిందువలన నోటీసు యివ్వడమేమనగా పై (ట్రేడ్‌మార్కును యీ యితర వ్యక్తిగాని, సరకుగాని లేక కంపెనీగాని, ఉపయోగించిన మరియు/లేక వరకు (ట్రేడ్‌మార్కునకు సమానమైనట్టయు, లేక వరకు (ట్రేడ్ మార్కునకు సరితూగు నట్టయు (ట్రేడ్‌మార్కును పైన తెలుపబడిన సరకులకు సంబంధించి ఉపయోగించిన యెడల, మా క్లయింట్‌గకు ఈ (ట్రేడ్‌మార్కుపై గల సంపూర్ణ సర్వాధికారము లను భంగము కలిగినవబడినట్లుగా భావించి, మా క్షేమంకొరకు యిందు విషయమై తాను సర్వులు, సివిల్, క్రిమినల్ లేక రెండు వరకు వ్యక్తి లేక సరకు లేక కంపెనీపై తీసికొని, మరియు యిందుకైన ఖర్చులు, మరియు నష్ట పరిహారములు రాబట్టుకొనుటకై సర్వాధికారములు కలిగి ఉన్నారని తెలుపదమ్మైనది.

ఎల్. ఆర్. స్వామి కంపెనీ,
(ట్రేడ్‌మార్క్ & పేటెంట్ అటార్నీస్,
వేనాంపేట, మద్రాసు—18. ఫోన్ 443629
బ్రాంచీలు: మధురై—1. తిరుచ్చి—2. & బెంగుళూరు—2 వి.

Paramount

చిన్న పొదుపు మొత్తాల మీద ఎక్కువ వడ్డీ రేటు పొందండి

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పె

గంటల పంచాంగం

శ్రీ విరోధికృత్ సం. వైశాఖ బ. అష్టమి
1971 మే నెల 18, మంగళవారం
సూర్య : ఉ. అస్తమ : ఉ. 12.47, ధనిష్ఠ ఉ. 8.22, వర్జ్యం : ప. 3.10 మొదల 4.41 వరకు.

1971 మే నెల 19, బుధవారం
సూర్య : మకరం : ఉ. 10.37, శతభిషం : ఉ. 7.02, పూర్వాభాద్ర ఉ. 5.21 వర్జ్యం : ప. 12.59 మొదల 2.28 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవు యొవరించిన
వరవల యప్రియము తమ మనంబునకుగలి దా
నొరులకు నవి సేయకుమివి
సురాయణము సకల ధర్మపథములు కిల్లవే
(మహాభారతము)

శ్రీ విరోధికృత్ సం. వైశాఖ బ. అష్టమి
మంగళవారం

సంస్థా కాంగ్రెసు ఎ. ఐ. సి. సి.

—:o:—

సంస్థా కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. సమావేశాలు సమాప్తంఅయినాయి. శ్రీ నిజలింగప్ప స్థానే శ్రీ సాదిక్ ఆలీ అధ్యక్షులుగా ఎన్నికఅయినారు. ఇది చెప్పుకోతగిన విశేషం. అల్ప సంఖ్యాకవర్గాలకు చెందిన ఒక వ్యక్తి ఆ పదవి వహించడం ప్రశస్తమైన విషయం అనే చెప్పుకోవలసి ఉంటుంది. పైగా శ్రీ సాదిక్ ఆలీ మంచి అనుభవజ్ఞుడు, ఎప్పటినుంచో కాంగ్రెస్ ఉంటూ, సంస్థయొక్క కార్యదర్శిగా పని చేస్తూ, సంస్థయొక్క సర్వమైన గమన విశేషమునూ తెలిసినవాడు కావడం పెద్ద విశేషం. ఈయన వాయవ్యములో పార్టీ నూతనోత్తేజాన్ని పుంజుకొని పటిష్టం కాగలదని అంతా ఆశిస్తున్నారు.

ఏ పార్టీ పటిష్టం కావాలన్నా అది ఆ పార్టీ కార్యక్రమాలను, ఆ కార్యక్రమముల యొక్క ఆచరణ, ప్రజలలోనికి ఆ పార్టీ చాలా చొచ్చుకొని పోగలగడము మీద ఆధారపడి వుంటుంది. ప్రజాస్వామ్యంలో ఒక పక్షం అధికారంలో ఉంటే, ఇంకో పక్షము లేక పక్షాలు ప్రతిపక్షాలుగా ఉంటాయి. మన దేశంలో అనేక ప్రతిపక్షాలు ఉన్నందువల్ల వారి వారి వైఖరులు పద్ధతులు వేరైనందువల్ల వారిమధ్య సామ్యస్థితి కుదరడంలేదు. మొన్న మధ్యంతరం ఎన్నికలకు ముందు ఒక పద్ధతి కుదిరినా ఇప్పుడు ఆ సంఘటనలో చేరిన వారంతా అప్పుడు తాము చేసింది చాలా పొరపాటు అని ఇప్పుడు అనుకొంటున్నారు. ఒక్క సంస్థా కాంగ్రెసే కాదు, తక్కిన అందులో చేరిన పక్షాలు కూడా అదేవిధంగా అనుకొంటున్నాయి. దానినిబట్టి ఆ సంఘటన అన్నది తత్కాల ఫలితాన్ని చూసించడంలో విఫలం అయినందువల్ల అందులో చేరిన అన్ని పార్టీలలోను ఈ గడమైన అభిప్రాయంఏర్పడిందేగాని, అంతకు మించి లోతుగా ఈ పార్టీలలో ఏ పార్టీగాని ఆలోచించిన, ఆలోచిస్తున్న బాడ కన్పించదు.

అందువల్ల కార్యక్రమాల నిర్ణయంలో విధానాలలో అధికారంలోని వారి కార్యక్రమం కన్నా మన కార్యక్రమం ఇంకో రెండు అంశాలు ముందు ఉంటేనే గాని పని జరగదన్న ఇంకోవిధమైన మానసిక విశ్లేషం ఏర్పడుతున్నది. సంస్థా కాంగ్రెస్ ఎ. ఐ. సి. సి. లో రాజకీయ ఆర్థిక తీర్మానం మీద సాగిన చర్చను పరిశీలిస్తే ఇటువంటి అభిప్రాయమే కలుగుతుంది. దేశంలో దారిద్ర్యాన్ని నిర్మూలించడం, నిరుద్యోగాన్ని తొలగించడం మొదలైన బృహత్తర లక్ష్యాల సాధనకు ప్రజాస్వామ్య దేశాలలో ఏకైక మార్గం అంటూ ఏదీ ఉండదు. అనేక మార్గాలను అందుకు అనుసరించవలసి ఉంటుంది. ఇందుకు పశ్చిమ జర్మనీ, జపానులను ఉదహరించవచ్చు. పిడివాదాల జోలికి పోకుండా కార్యదారి విధానాల అనుసరణం ద్వారా ఆ రెండు దేశాలలో బృహత్తరమైన అభివృద్ధి అభ్యుదయాలు సాధింపబడినాయి. దీనిని బట్టి ఏ దేశం అభివృద్ధికైనా కార్యకారి పద్ధతులు చాలా అవసరమని తేలుతున్నది. ఇప్పుడు సంస్థా కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. లో పెద్ద ఆలో ఇటువంటి వైఖరి ఎంతవరకు ప్రోతకమైనది అన్నది ఎవరికివారు పరిశీలించుకొని చూచుకోవలసిన దిగా ఉంది.

పైగా ఏ కార్యక్రమాన్ని తలపెట్టినా, ఏమి లక్ష్యాన్ని పెట్టుకున్నా, అక్కడ అధికారంలోనికి రావడము, ఎన్నికలలో నెగ్గడము మొదలైన దృష్టికన్నా ప్రజలకు పనిచేసి, ప్రజల సరుసల్యలు తెలిసి వానికి పరిష్కార మార్గాల నన్వేషించి, వానికి కార్యక్రమ రూపం అను సంధానం చేసినప్పుడు ఇజము అతో నిమిత్తంలేని సర్వాంగీన అభ్యుదయసాధనకు చక్కనిమార్గం గోచరిస్తుంది. మహాత్మా గాంధి ఆయన నాయకత్వపు కాలంలో కాంగ్రెసు సంస్థను పెంపొందించిన పటిష్టం చేసిన పద్ధతి ఇదే. అధికార అవలంభనం గూడా ఆయన పద్ధతులలో ఉపాయమేగాని, ఏకైక మైన లక్ష్యంకాదు. ఇటువంటి దృష్టితో సంస్థను పని చేయిస్తే అప్పుడు ప్రజల అండ, కార్యకర్తల కార్యక్రమము అన్న రెండు ఉత్తమ ఫలితాలుఅక్కడ లభ్యంఅవుతాయి.

ఇప్పుడు సంస్థా కాంగ్రెసు ఎవరితోనూ పొత్తు లేకుండా వంటరి నడక నడవాలని కొందరు అంటున్నారు. కొందరు దేశంలోని సర్వ సామ్యవాద శక్తులను సంఘటిత పరిచేందుకు పూనిక వహించి పని చేయాలని సూచిస్తున్నారు. అనగా అచ్చట ఏదో విధమైన శక్తుల సంఘటన ఇక్కడ అవసరన్న విషయం గమనింపబడుతూనే ఉంది. అప్పుడు విధానాలు, కార్యక్రమాలు అందుకు అనువైనవిగా ఉండాలి; స్పష్టంగా ఉండాలి. అంతేగాక అధికారంలో ఉన్నా లేకపోయినా, జనసామాన్యంలో అమలు పరచడానికి వీలైనవి, జనసామాన్యం ఉద్ధరణకు దారిని కల్పించేవి అయి కూడా ఉండాలి. ఆ విధంగా కార్యక్రమాన్ని ఆలోచించడమే గాక దానిని సాధ్యమైనంతవరకు అమలు పరచడానికి తగిన కార్యాచరణ పద్ధతిని గూడా ఏర్పాటు చేసి నప్పుడు ఏ పార్టీ, అయినా సరే ఒక్క ఎన్నికలసమయంలోమాత్రమే గాక, సర్వ వేళలలోను జనంలో నానుతూ ఉంటుంది. ఇప్పుడు అనుకొంటున్నారు. ఒక్క సంస్థా కాంగ్రెసే కాదు, తక్కిన అందులో చేరిన పక్షాలు కూడా అదేవిధంగా అనుకొంటున్నాయి. దానినిబట్టి ఆ సంఘటన అన్నది తత్కాల ఫలితాన్ని చూసించడంలో విఫలం అయినందువల్ల అందులో చేరిన అన్ని పార్టీలలోను ఈ గడమైన అభిప్రాయంఏర్పడిందేగాని, అంతకు మించి లోతుగా ఈ పార్టీలలో ఏ పార్టీగాని ఆలోచించిన, ఆలోచిస్తున్న బాడ కన్పించదు.

అందువల్ల కార్యక్రమాల నిర్ణయంలో విధానాలలో అధికారంలోని వారి కార్యక్రమం కన్నా మన కార్యక్రమం ఇంకో రెండు అంశాలు ముందు ఉంటేనే గాని పని జరగదన్న ఇంకోవిధమైన మానసిక విశ్లేషం ఏర్పడుతున్నది. సంస్థా కాంగ్రెస్ ఎ. ఐ. సి. సి. లో రాజకీయ ఆర్థిక తీర్మానం మీద సాగిన చర్చను పరిశీలిస్తే ఇటువంటి అభిప్రాయమే కలుగుతుంది. దేశంలో దారిద్ర్యాన్ని నిర్మూలించడం, నిరుద్యోగాన్ని తొలగించడం మొదలైన బృహత్తర లక్ష్యాల సాధనకు ప్రజాస్వామ్య దేశాలలో ఏకైక మార్గం

బంగ్లాదేశ్‌లో గెరిల్లా యుద్ధం కొనసాగింపు

విమోచన దళాల అధికారి ప్రకటన

జెపాల్, మే 17 : బయటనుంచి ఆయుధ సహాయంగాని, ఆర్థిక సహాయం గాని రాకపోయినప్పటికీ విముక్తి దళాలు పోరాటం కొనసాగించగలవన్న విశ్వాసం తనకు కలదని జెసోర్ రంగంలో విమోచన దళాల కమాండర్ మేజర్ ఉస్మాన్ నిన్న ఇక్కడ చెప్పారు.

మేజర్ ఉస్మాన్ పత్రికలవారితో మాట్లాడుతున్న సమయానికి పాక్‌దళాలు జెపాల్‌కు 500 మీటర్ల దూరంలో మాత్రమే ఉన్నవి.

పాక్ దళాలనుంచి స్వాధీనపరచుకున్న ఆయుధ సామగ్రి ఆపారంగా కలదని ఆయన తెలిపారు. పాక్ దళాల వద్దనుంచి పశ్చరచుకున్న చైనా ఎ. కె. — 47 రకం మరతుపాకి ఆయన నిశితంగా చూపారు.

జెపాల్‌నుంచి జెసోర్ 24 మైళ్లు, ఢాకా 180 మైళ్ల దూరంలో ఉన్నవి.

విమోచనదళాలు పాక్ దళాలపై తీవ్రమైన దాడులు జరుపుతున్నవని, సెంట్రల్ ప్రాంతాలలో సమరయోధులు పద్ధతిలో గెరిల్లా దాడులు జరుగుతున్నవని మేజర్ రౌదురి పేర్కొన్నారు.

మరికొద్ది వారాలలో నిర్ణాయక పదతాయని అప్పుడు పోరాటంలో తమకు హెచ్చు ప్రయోజనాలు ఉంటాయని ఆయన చెప్పారు.

వాగిరెడ్డి కుటుంబీకులు :

'పోలీసులు నాచే తప్పుడు సాక్ష్యం చెప్పించారు'

ప్రాసిక్యూషన్ సాక్షి వెంకటేశు కథనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 17 : పోలీసులు తమ మంత్రిస్తామని, పట్నాలోకి కుమ్మలో ఇరికిస్తామని బెదరించి కొత్తగూడెం మేజిస్ట్రేట్ ముందు అబద్ధ సాక్ష్యం చెప్పారని నిన్న శ్రీ తరిమెల నాగిరెడ్డి తదితరులపై జరుగుతున్న కేసులు విచారిస్తున్న అదనపు సెషన్సు న్యాయమూర్తి శ్రీ కె. వెంకటరమణ న్యాయస్థానంలో పట్నగొండ జిల్లా, సూర్యాపేట తాలూకా, మోతె గ్రామానికి చెందిన శ్రీ తొడ్డు వెంకటేశు తన సాక్ష్యంలో చెప్పారు.

సాక్షి ప్రాసిక్యూషన్‌కు ఎదురు తిరిగి పట్నగా ప్రకటించడం జరిగింది. సాక్షిని ప్రాసిక్యూషన్ న్యాయవాది శ్రీ పీవీ పట్టాభి రెడ్డి పరీక్ష చేశారు.

శ్రీ వెంకటేశు తన సాక్ష్యంలో ఇంతా ఇలా అన్నారు :

రెండేళ్ల క్రితం మా గ్రామంలో కమ్యూనిస్టులకు, కాంగ్రెసువారికి ఒక తగాదా జరిగింది. నేను, మా అన్నయ్య కమ్యూనిస్టు పార్టీ వాళ్లము. నాపాత పోలీసులు ఒక పాత్యా పేరం పెట్టారు. నాపాత వారెంట్ ఇచ్చారు.

నేను అరెస్టు అవ్వకుండేందుకు మా అక్కయ్య ఉన్నైన కొటగుమ్మగూడెం వెళ్లిపోయాను. అక్కడ నేను పది రోజులు ఉండి తిరిగివచ్చేటప్పుడు నన్ను పట్నాలైట్ అనే పేరుమీద పోలీసులు అరెస్టు చేశారు. (ఈ సమయం సాక్షి ప్రాసిక్యూషన్‌కు ఎదురు తిరిగాడని క్రాస్‌పరీక్ష చేసే సమయం ప్రాసిక్యూషన్ న్యాయవాది కోర్టువారి అనుమతి కోరారు.)

(క్రాస్ పరీక్షకు సమాధానమిస్తూ, సాక్షి, కొత్తగూడెం మేజిస్ట్రేటు ముందు పోలీసులు చెప్పిన విధంగా సాక్ష్యం ఇవ్వకపోతే కాల్చేస్తామని, చంపేస్తామనున్నా బెదిరించారు. అందులకు నేను మేజిస్ట్రేట్ ముందు అలా సాక్ష్యం చెప్పాను. పి. వి. డి. ఇన్‌స్పెక్టర్ ముందుగా వారే ఇచ్చిన వాంగ్మూలం నేను చదువుకుని కొత్తగూడెం మేజిస్ట్రేట్ కోర్టులో అదే వాంగ్మూలం ప్రకారం చెప్పాను. ఆ వాంగ్మూలం పూర్తిగా తప్పు. పోలీసులకు నమ్మిన్న వాంగ్మూలం అంతా పూర్తిగా తప్పు.

ముద్దాయిల న్యాయవాది శ్రీ రావి సుబ్బారావు జరిపిన క్రాస్‌పరీక్షలో సాక్షి ఇలా అన్నారు :

"పోలీసులు మమ్ము భద్రాచలంలో పట్నాలైట్ అనే పేరుమీద అరెస్టుచేసి వెంకటాపురం తీసుకువెళ్లారు.

అలా ఒకటిన్నర సంవత్సరం నేను జైలులో ఉండగానే భద్రాచలం మేజిస్ట్రేట్ ముందు నన్ను హాజరుపరిచారు. మేజిస్ట్రేట్ ముందు పోలీసులు చెప్పిన విధంగానే చెప్పమని నన్ను బెదరించారు.

సాక్షిని ప్రాసిక్యూషన్ న్యాయవాది తిరిగి పరీక్ష చేశారు. శ్రీకాకుళం జిల్లా పాలకు చెందిన శ్రీ దేవగోపాలరావు సాక్ష్యం చెబుతూ, తాను శ్రీకాకుళం తాలూకా అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శినని నిన్న కమ్యూనిస్టుల గురించి తనకు ఏమీ తెలియదని అన్నారు.

సాక్షిని ముద్దాయిల న్యాయవాది శ్రీ రావి సుబ్బారావు క్రాస్‌పరీక్ష చేశారు.

తరువాత శ్రీ తరిమెల నాగిరెడ్డి జరిపిన క్రాసుపరీక్షలో సాక్షి, తనకు తన గ్రామంలోని నిన్న జ్యోతి న్యాయమండలి తెలుసునని, అందులోని వారిని పోలీసులు అరెస్టు చేశారని శ్రీ ఆనందరావు అనే వ్యక్తి తప్పించుకున్నాడు అ తరువాత శ్రీకాకుళంజిల్లా పోలీసు అధికారితో తానే పట్టుబడిపోయాడని అన్నారు.

పోలీసులు డబ్బు తీసుకుని అరెస్టు చేసిన వారిని వదిలారని అందరూ అనుకోడం జరిగిందని సాక్షి చెప్పారు.

ఇదే సందర్భంగా తాను అరెస్టు అవ్వకుండా కోడానికి వదిలేసిన రోజులు అజ్ఞాతంలోకి వెళ్లడట్లు ఆ తరువాత పోలీసులు డబ్బు తీసుకుని వదులుతారని తెలిసి అయినకు వచ్చినవి చెప్పారు. శ్రీకాకుళంలో స్థానిక శాసనసభ్యుడు శ్రీ టి. పాపారావు, ఆనంద రావు విషయంలో అతను పట్టుబడేందుకు సహాయం చేశారని, తనమీదా శ్రీ పాపారావు సహాయం పొందారని ఆయన అన్నారు.

ముద్దాయిల న్యాయవాది శ్రీ రావి సుబ్బారావు సాక్షిని క్రాస్‌పరీక్ష చేశారు. తరువాత కోర్టు పనివాళ్లకు ఉదయం 9.30 గంటలకు నాయిదా పడింది.

అస్ఫాల్ట్ రేకుల ఫ్యాక్టరీ

పశ్చిమగోదావరి జిల్లాలోని తాడిమళ్లలో ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 17 : రోడ్డుమీద, నెత్తిగుండెలో పంచేసే చెత్త కాగితంతో తయారు అయిన అస్ఫాల్ట్ రేకులను తయారు చేసే ఫ్యాక్టరీని పశ్చిమ గోదావరిజిల్లాలోని తాడిమళ్ల గ్రామంలో నెలకొల్పుతున్నారు. ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తి ఈ నెల 29 వ ప్రారంభం కానుంది, ఆ రోజు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేయగలరని తెలుస్తోంది.

ఈ ఫ్యాక్టరీకి చెత్త కాగితాన్ని తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, విశాఖ జిల్లాలలో సేకరించడానికి మనూరు ఏడు వేలమంది కూలీలను ఏర్పాటు చేశారు.

ఆంధ్ర ప్రదేశ్ లఘు పారిశ్రామికాభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీ పి. హనుమంతరెడ్డి ఈ విషయాన్ని చెప్తూ ఈ ఫ్యాక్టరీ మొత్తం పెట్టుబడి రు. 15 లక్షలని, దీనిలో మనం పెట్టిన రు. 2.5 లక్షలు పెట్టుబడి పెడుతున్నదని, ఫ్యాక్టరీని నెలకొల్పేవారు రు. 6 లక్షలు పెడుతున్నారని చెప్పారు. ఈ ఫ్యాక్టరీని ప్రయోగాలు రంగంలో నెలకొల్పుతున్నారు

—:o:—

హావుడా జైలులో కొట్లాట

అయిదుగురు కైదీలకు గాయాలు

కలకత్తా, మే 17: నిన్న హావుడాజైలులో వార్డర్లకు, కైదీలకు మధ్య కొట్లాట జరిగింది. ఈ సందర్భంలో అయిదుగురు ప్రధాన కైదీలు గాయపడ్డారు.

గాయపడినవారిని ఆసుపత్రికి తీసుకువెళ్లినవి పోలీసు అధికారులు చెప్పారు. హావుడా జైలులో 49 మంది తీవ్రవాదులు ఖైదీలు ఉన్నారు.

సంస్థా కాంగ్రెస్ నుంచి వైదొలగిన కారణాలు

సంపత్ వివరణ

మద్రాసు, మే 17 : పోటీకున్న పదవులు, కార్యక్రమాలు అనుసరించి సంస్థా కాంగ్రెసు వ్యతిరేకిస్తున్నందుకు తాను ఆ పార్టీ నుంచి వైదొలగినట్లు తమిళనాడు సంస్థా కాంగ్రెసు మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. వి. కె. సంపత్ చెప్పారు.

కొత్త కాంగ్రెసు పొలిట్ బ్యూరో ఏర్పాటు చేసి బహిరంగపరచిన శ్రీ సంపత్ మాట్లాడుతూ ప్రధానమంత్రి పదవి నుంచి శ్రీమతి ఇందిరాగాంధిని తొలగించాలని కొంత మంది అగ్రనాయకులు ప్రయత్నించడం వల్లనే కాంగ్రెసులో చీలిక వచ్చిందనీ, ప్రజలు ఎవరివైపు ఉన్నారో, ఇటీవలి ఎన్నికలు బుజువు చేశాయనీ అన్నారు.

శ్రీమతి గాంధి పొలిటిబ్యూరోకి కట్టుబడి ఉన్నారని, పొలిటిబ్యూరో ద్వారా దేశం అభివృద్ధిచెందాలని ప్రజలు తీర్పు ఇచ్చారనీ, అట్లాక, సంఘీక అసమానత్వాలను ప్రజలు ఇక ఎంతమాత్రం సహించరనీ ఆయన అన్నారు.

శ్రీ సంపత్ ఇటీవలనే సంస్థా కాంగ్రెస్ కార్యదర్శి పదవికి రాజీనామా ఇచ్చారు. శ్రీ సంపత్ కొన్ని ఏళ్ల క్రితం డి. ఎం. కె. నుంచి కాంగ్రెసులో చేరిన్నాటి నుంచి శ్రీ కామరాజుకు సన్నిహితులు, సంస్థా కాంగ్రెసు నుంచి వైదొలగడానికి శ్రీ కామరాజు మరణంతో ఉండకపోవడానికి కారణం శ్రీమతి గాంధి నాయకత్వమలో అయినదని చేయలేకపోవడము, పాత నిర్మాణంలోని సన్నిహిత సంబంధాన్ని త్రెంచుకోలేక పోవడము అన్నారు.

"ప్రభుత్వోద్యోగుల సమ్మెను కమ్యూనిస్టులే నడుపుతున్నారు"

మంత్రి శ్రీ కాకాని విమర్శ: గుంటూరులో వ్యవసాయమంత్రికారుపై రాళ్లు, టొమాటోలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, మే 17: రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం కారుపై నిన్న రాత్రి యిక్కడ సమ్మెచేస్తున్న ప్రభుత్వోద్యోగులు టమోటాలు, రాళ్ళు విసిరారు. బ్రహ్మానందరెడ్డి డవున్, డవున్, కాకాని డవున్ డవున్ అని వినాదాలు చేశారు.

మంత్రి కాకాని వెంకటరత్నం ఆంధ్రప్రదేశ్ మెటర్నరీ అసోసియేషన్ వార్షిక సమావేశంలో పాల్గొని వి. ఇడి. కాలేజి నుండి బయటకు వస్తుండగా ఈ సంఘటన జరిగింది. కాలేజీ బయట దాదాపు రెండు వందలమంది సమ్మెచేస్తున్న ఉద్యోగులు బారులుతీరి ఉన్నారు. శ్రీ కాకాని కారు ఆపకుండా, వేగంగా వెళ్లిపోయారు. శ్రీ కాకాని అంతకుముందు మెటర్నరీ అసోసియేషన్ సర్జన్ల సభలో మాట్లాడుతూ ఉద్యోగుల సమ్మె తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని గమనించకుండా సమ్మెచేయడం అనుచితం అన్నారు. ఉద్యోగుల సంఘాలు కమ్యూనిస్టు పార్టీ కీలుబొమ్మలుగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఉద్యోగుల నాయకులు శ్రీ శ్రీరాములు, శ్రీ వెలుగొండయ్య మంత్రుల సంగతి తేలుస్తామని బెదిరిస్తూ ప్రకటనలు చేస్తున్నారని, వారు తేల్చేదేమిటని? కాకాని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు సమ్మెకు దిగడం క్షమించరానిదని ఆయన అన్నారు.

విద్యార్థుల మంచి చెడ్డలు చూడకుండా పరీక్షలముందు ఉపాధ్యాయులు సమ్మెచేయడం బాధ్యతారాహిత్యమైన చర్య అని అన్నారు.

శ్రీరాములు మా పుట్టుపూర్వోత్తరాలు కనుక్కుంటూనున్నాడు, ఏమి కనుక్కుంటాడు. వెలుగొండయ్య మా కుర్చీలు లాగేస్తానన్నాడు, ఏలా లాగుతాడో చూస్తాము. కమ్యూనిస్టులు చేతులో పడి నష్టం పట్టిన బాధితులు రహితంగా మాట్లాడుతున్నారు. ఈ సమ్మెను కమ్యూనిస్టు పార్టీ నడుపుతోంది. కావలిస్తే ఆ విషయం విజయవాడ వెళ్లిచూడవచ్చు. ఈ సమ్మె శ్రీరాములు చేతిలోనూ, రామకృష్ణారావు చేతిలోనూ లేదు. వారి కోర్కెలు తీర్చలంటే 12 కోట్ల రూపాయలు కావాలి. ఎక్కడనుండి తెస్తాము. ఎవరిమీద వేస్తాము. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగు పడ్డాక ఈ సమస్యలు తీర్చడానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కృషి చేస్తారు. ఉద్యోగులు సమ్మె విరమించి పని చేయాలని శ్రీ కాకాని విజ్ఞప్తి చేశారు.

"అచంచల విశ్వాసంతో ముందడుగు వేయాలి"

ఎ.ఐ.సి.సి. బొంబాయి సమావేశం సందేశం

ముక్తిసగర్, మే 17 : అచంచలమయిన విశ్వాసంతో, తడబాటు లేని ముందడుగును వేయడం అనేది అఖిలభారత సంస్థా కాంగ్రెస్ సంఘం బొంబాయి ఇచ్చిన సమావేశం సందేశమని లోక్‌సభలోని ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా పేర్కొన్నారు.

ఎ. ఐ. సి. సి. సమావేశంలో నిన్న ఆర్థిక, రాజకీయ తీర్మానంపై చర్చ జరిగినప్పుడు శ్రీ మిశ్రా మాట్లాడుతూ కొన్ని ప్రత్యేకతలతో ఈ సమావేశం విశిష్టమయినదని అన్నారు.

దేశంలోని అతి పెద్దదయిన వాణిజ్య నగరంగా బొంబాయికి గల ప్రతిపత్తికి అనుగుణంగా ఈ సారి కార్యవర్గం సమావేశం, ఎ. ఐ. సి. సి. సమావేశం కూడా పూర్తిగా వ్యాపార దోరణిలో జరిగాయని ఆయన చెప్పారు. ఏ కార్యవర్గం సమావేశం కూడా, ఎ. ఐ. సి. సి. సమావేశం సమయంలో వివిధ అంశాలను పరిశీలించడానికి పూర్తిగా రెండు రోజులపాటు జరిగిన సంఘటన గతంలో ఎప్పుడూ లేదని ఆయన అన్నారు.

మధ్యంతర ఎన్నికల తర్వాత జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశాలలో ఇదే మొదటిది అయినప్పటికీ ప్రతినిధులలో విశాల నిన్న పాలకు సంబంధించిన గుసగుసలు ఏమాత్రం లేవని ఆయన పేర్కొన్నారు.

రెండు రకాల విదేయతలు తగవు

రెండు రకాల విదేయతలు తగవని, సభ్యులు సంస్థా కాంగ్రెస్ కావాలో, కొత్త కాంగ్రెస్ కావాలో నిర్ణయించుకోవాలని సంస్థా కాంగ్రెస్ నాయకులు నిన్న ఇక్కడ ఎ. ఐ. సి. సి. సమావేశంలో హెచ్చరించారు.

రాజకీయ ఆర్థిక తీర్మానంపై చర్చకు శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామి సమాధానమిస్తూ ఒక పిట్టకథ చెప్పారు. బ్రిటన్‌లో రెండు వేర్వేరు రాజకీయ పక్షాలకు చెందిన ప్రముఖ నాయకులు గ్లాడ్‌స్టన్, డిస్రేలీలలో ఎవరి నెత్తిచేసుకొంటావని ఒక అమ్మాయిని అడగారని, తాను గ్లాడ్‌స్టన్‌ను పెళ్ళి చేసుకొని డిస్రేలీతో లేచిపోతానని, ఆ అమ్మాయి సమాధానమిచ్చినదని గ్లాడ్‌స్టన్ మంచి భర్త అని కాగా డిస్రేలీ మంచి ప్రేమికుడని ఆ అమ్మాయి కారణం తెలిపినదని ఇలాంటి సమాధానం కాంగ్రెస్ సభ్యుల విషయంలో చెప్పలేదని శ్రీ స్వామి అన్నారు.

పి. కె. సి.లకుసాదిక్ ఆలీ దేశం

సంస్థా సంబంధమయిన వ్యవహారాలయిన సాంఘిక, ఆర్థిక కార్యక్రమంపయిన ఉన సంఘాలు సమర్పించిన నివేదికంపై జిల్లా వాటికి ఆ శ్రీ ప్రయాలను తెలుపవలసిందిగా సంస్థా కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు శ్రీ సాదిక్ ఆలీ నిన్న పి. సి. సి.లకు డి. పి. సి. లకు ఆదేశించారు.

మధ్యంతర ఎన్నికలు : రాజకీయాల క్రికెట్

బొంబాయి, మే 17 : పశ్చిమబెంగాల్ సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి. సి. సుందర్ నిన్న ఇక్కడ ఎ. ఐ. సి. సి. సమావేశంలో ఇటీవల జరిగిన మధ్యంతర ఎన్నికలను క్రికెట్‌లో పోల్చారు.

ఈ క్రికెట్ పోటీలో సంస్థా కాంగ్రెసు పార్టీ మొదటి ఇన్నింగ్స్‌లో పార్టీమాటకు 6 పరుగులు పశ్చిమబెంగాల్ శాసనసభకు రెండు పరుగులు లభించినవని ఆయన చెప్పారు,

ఆవలి పక్షం కెప్టెన్ రాజకీయ స్టీవ్ బవుంట్ కావడంవల్ల తమ బ్యాట్ దెబ్బతిన్నదని ఆయన అన్నారు. అయితే క్రికెట్‌లో వోడిపోయినజట్టు గెలిచినజట్టుతో చేరే సమస్య లేదని అలాగే సంస్థా కాంగ్రెసు కొత్త కాంగ్రెసులో చేరే సమస్య లేదని ఆయన చెప్పారు.

"వచ్చే ఇన్నింగ్స్‌లో మా అదృష్టం బాగుండవచ్చు. కొత్త కాంగ్రెసును వోడించడానికి మేము ఒక రాజకీయసామ్యరీను అన్వేషించవలసి ఉన్నది అని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ ఎడమకాల్వ ఒక్క తెలంగాణాకు మాత్రమేకాదు

ఆంధ్రప్రాంతానికి కూడా ఉపయోగపడాలని ఇరిగేషన్ మంత్రి శ్రీ సిద్ధారెడ్డి స్పష్టీకరణ

హైదరాబాదు, మే 16 : నాగార్జునసాగర్ ఎడమకాల్వ నీటి వినియోగం తెలంగాణా, ఆంధ్ర ప్రాంతాలు రెండిటికి ఉద్దేశించబడినదనీ ఆ నీరు కేవలం తెలంగాణా అభివృద్ధికే వినియోగించాలనే వాదం సమంజసం కాదు అని సిటిపెరుదు శాఖామంత్రి శ్రీ కిలం సిద్ధారెడ్డి నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి తెలియజేశారు.

ఎడమకాల్వ నీటి వినియోగం విషయంలో తెలంగాణా ప్రజాసమితి చేస్తున్న విమర్శకు జవాబుగా శ్రీ సిద్ధారెడ్డి ఈ విషయం చెప్పారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

ఎడమకాల్వ ద్వారా 132 శతకోటి ఘనపు అడుగుల నీరు ప్రవహించవలసి ఉన్నది. అందులో 100 శ.ఘ. నీరు తెలంగాణాకు, మిగిలిన ఆంధ్రకు వినియోగం కావలసి ఉన్నది. ఈ కాలువ క్రింద తెలంగాణాలో ఉన్న సాగు భూమికి భూమి సాగులోకి తేవడానికి అయ కట్టు స్థిరీకరించబడింది. ఇదికాక మరొక 50 వేల ఎకరాలు ఎత్తిపోత సాగుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మా నల్లగ్రామం అయిన బసిగొండపాలెం గ్రామానికి ఎడమకాల్వ మీద నీరు అమ్మన్నామని ప్రజాసమితి నాయకులు విమర్శిస్తున్నారు.

నేను తెలంగాణా వివాసి. నా గ్రామం తెలంగాణాలోనే ఉన్నది. తెలంగాణా గ్రామాలకు ఎడమకాల్వ నీరు వినియోగం కాదని వారి ఉద్దేశ్యమా? దానికి రాజకీయాలు ముఖ్యకారణం. ఆ ప్రాంతపు ప్రజలు ఇటీవల ఎన్నికలలో కాంగ్రెసుకి అత్యధిక సంఖ్యలో వోట్లు వేసినందువలన ప్రజాసమితి ఇటువంటి దుష్ప్రచారం చేస్తున్నది.

ఎడమకాల్వ క్రింద తెలంగాణాలో ఏర్పడ్డ జిల్లాల ఎకరాలు, ఆంధ్రలో 3 లక్షల 30 వేల ఎకరాలు గలవు. ప్రజాసమితి వారు చెప్పిన రాజకీయ ఉద్దేశ్యాలలో కూడా విభేదాల అంతరార్థాన్ని ప్రజలు గుర్తించవలసి తరం.

—:o:—

నుముక్తిసగర్ మే 16 : భారతీయ విద్యాభవన్ సంస్థానకులు వర్గీయ డాక్టర్ కె. ఎం. మున్షీ శిలా విగ్రహాన్ని తయారుచేయించి విద్యాభవన్‌కు బహూకరించాలని బోంబాయి ప్రదేశ్ సంస్థా కాంగ్రెస్ నిర్ణయించినట్లు ఎ. ఐ. సి. సి. పోకాధికారి శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రకటించారు.

వెంకటరత్నం విజ్ఞప్తి చేశారు.

రాళ్లు, టొమాటోలు విసరలేదు

కర్నూలు ఎస్. జి. వోల నాయకుని ప్రకటన

కర్నూలు, మే 17: తిరుపతి పోలీసు కాల్పులలో ఎస్. జి. ఓ. ల మరణంపట్ల విచారం వ్యక్తపరుస్తూ కర్నూలు నుంయుక్త కార్యాచరణ మండలి సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేశారు. శాంతియుతంగా సమ్మె చేస్తున్న ఎస్. జి. ఓ.లపై పోలీసుల అత్యాచారాన్ని గర్హించారు. సమ్మె చేస్తున్న ఎస్. జి. ఓ. లు రాళ్ళు రువ్వారని, టొమాటోలు విసరారని చెప్పడం సరికాదని సమ్మెల నిభాగం అధ్యక్షులు శ్రీ ఆర్. కె. పరిమళరావు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. అలా విసిరారనడం పూర్తిగా సత్యదూరమన్నారు.

సిబ్బందిని పట్టజెండాలు ధరించి ప్రదర్శన చేస్తుండగా వాలంటీర్ల శ్రేణి ఉద్యోగులపై పోలీసులు చేయి చేసుకున్నారన్నారు. వారికి గాయాలుగాయని చెప్పారు.

ఉద్యోగులకోర్కెలు వ్యాయసమ్మతమైనవని, ప్రస్తుత ఉద్యమాన్ని అన్ని

బంటు నగరాలలో మురుగు కాల్వల బాగు చేత

ప్రత్యేకాధికారి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 17: బంటునగరాలలో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచుటకు మురుగుగట్టలను శుభ్రంగా ఉంచుటకు వర్షం కురుస్తున్నప్పుడు, వరదనీరు నిలవకుండా కూడా హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు బంటు నగరాలలో పర్యటించి అవసరమైన చోట్ల తగు చర్య తీసుకున్నారని నగర పాలకసంఘం ప్రత్యేక అధికారి శ్రీ సి. ఎస్. శాస్త్రి చెప్పారు.

నగరంలో వర్షాకాలం రావడానికి ముందుగా మురుగు కాలువలను బాగు చేసిన ఫలితంగా కాలువల వెంట నీరు నిలవకుండా ఆటంకంలేకుండా ప్రవహిస్తున్నదని శ్రీ శాస్త్రి చెప్పారు.

1970 సెప్టెంబరు 21—22 రాత్రి నగరంలో కురిసిన వర్షం కంటే మరింత తీవ్రంగా మొన్న వర్షం కురిసిందన్నారు. మొదటి 15 నిముషాలలోను 15.5 మి. మీ వర్షం కురిసింది. గంటకు 5 అంగుళాల వర్షం కురిసింది. మొత్తం 38 నిముషాలలోను 48.5 మి. మీ వర్షం కురిసింది. దాదాపు రెండు అంగుళాల వర్షం కురిసింది. ఈ వర్షంతోపాటు గంటకు 90 మైళ్ల వేగంతో గాలి వీచింది కూడా. పెద్ద పెద్ద వృక్షాలు వేల కూలాయి. నగరంలోని అనేక ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు, టెలిఫోనులకు అంతరాయం కలిగింది. వర్షం విపరీతంగా కురిసింది.

వర్షాకాలానికి ముందు మురుగు కాలువలను శుభ్రపరచే కార్యక్రమం ఏడవ తేదీ నుండి ప్రారంభమై నడుస్తుందని శ్రీ శాస్త్రి చెప్పారు.

బంటునగరాలలోని అన్ని మురుగుకాలువల బాగుచేత జూన్ ఏడవ తేదీలోగా పూర్తి కాగలదని భావిస్తున్నారు. మరమ్మతులు కూడా చేస్తారు. వివిధ ప్రాంతాలలో గల అవరోధాలను అధికారులు గమనించారు.

వర్షం వెలిసిన వెంటనే హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో శ్రీ శాస్త్రి, డిప్యూటీ కమిషనర్ శ్రీ ఎం. నరసింగరావు, తదితర అధికారుల కలసి పర్యటించారు.

విద్యుదాఘాతం వల్ల మరణించిన ఇద్దరు వ్యక్తుల పట్ల, ప్రమాదానికి గురై మరణించిన యిద్దరి పట్ల ప్రత్యేకాధికారి సానుభూతి వ్యక్తపరచారు.

—o:o—

మంత్రి వెంగళరావు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 17: ఆంధ్రప్రదేశ్ అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ జలగం వెంగళరావు మే 19 న యిక్కడ నుంచి బెంగుళూరు వెడతారు. మే 20 ఉదయం హైదరాబాద్ తిరిగి వస్తారు.

—o:o—

మంత్రి లక్ష్మీనరసయ్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 17: ఆంధ్రప్రదేశ్ రవాణా మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య మే 24 వ వారంలో హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెడతారు. ఆ సాయంత్రం అక్కడ రామన్ థియేటర్ సంస్థ ఏర్పాటు చేస్తున్న తెలుగు నాటకోత్సవాన్ని ఆయన ప్రారంభిస్తారు. మే 26 వ హైదరాబాద్ తిరిగి వస్తారు.

ఇనుము, ఉక్కు ఉత్పత్తికి 20 సంవత్సరాల పథకం

పారిశ్రామికాభివృద్ధికి అవసరమని ఇంజనీరింగు సంఘాధ్యక్షుని సూచన

న్యూఢిల్లీ, మే 17: ఇనుము, ఉక్కు ఉత్పత్తిలో 20 సంవత్సరాల ప్రణాళికను రూపొందించడం అవసరమని, భారత ఇంజనీరింగు సంఘం అధ్యక్షుడు శ్రీ సత్యపాల్ సూచించారు.

ఇంజనీరింగ్ పరిశ్రమలో దేశపు సమస్యలకు సంబంధించిన సమస్యలపై నేడిక్కడ జరిగిన మహాసభకు శ్రీ సత్యపాల్ అధ్యక్షత వహించిన సందర్భంలో మాట్లాడుతూ సమావేశములో ప్రస్తుతం తలసరి 12 కిలోగ్రాముల ఉక్కు వాడకానికి పరిమిత ఉత్పత్తి శక్తి మాత్రమే కలదని, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చితే ఈ ఉత్పత్తి శక్తి బహు స్వల్పమని చెప్పారు.

ఉపాధి అవకాశాలను పెంచడానికి, లక్షలాది ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచడానికి ఉక్కు వినియోగాన్ని పెంచేందుకు గట్టిగా కృషి జరగాలని ఆయన పేర్కొన్నారు.

తలసరి సగటున సరిగా 25 కిలోగ్రాముల ఉక్కు వాడుకే స్థితి కలిగించాలని, మనదేశానికి 1979 నాటికి 230 లక్షల టన్నుల ఉక్కు అవసరము కాగలదని ఆయన తెలిపారు.

4వ, 5వ ప్రణాళికల కాలంలో 180 లక్షల టన్నుల ఉక్కు ఘనము ఉత్పత్తికి కార్యక్రమాలు రూపొందించబడినవని, దక్షిణాదిలో నెలకొల్పనున్న మూడు ఉక్కు ఫ్యాక్టరీల ఉత్పత్తులను కలిపితే ఈ 180 లక్షల టన్నులకు చేరుతుందని ఆయన చెప్పారు.

ఈ దశాబ్దాంతానికి తలసరి వాడకం 25 కిలోగ్రాములకు చేరాలంటే 240 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి కావలసి ఉంటుందన్నారు.

గిరాకిని తట్టుకోడానికి దక్షిణాదిలోని మూడు ఉక్కు ఫ్యాక్టరీల ఉత్పత్తి శక్తిని పెంచాలని, ముఖ్యంగా వైజాగ్, హోస్పేట లలోని ఫ్యాక్టరీలలో ఉత్పత్తి శక్తి పెంచాలని, ప్రస్తుతం పనిచేస్తున్న ఫ్యాక్టరీలలో కూడా ఉత్పత్తిని గరిష్ట స్థాయికి తీసుకు వెళ్లాలని శ్రీ సత్యపాల్ సూచించారు.

ఎడ్వర్డ్ జె. కోనలోన్
(మద్రాసులోని అమెరికా సమాచార కేంద్రం కొత్త ఇన్‌ఫర్మేషన్ ఆఫీసర్)

మలేసియాకు చైనా వాణిజ్య ప్రతినిధివర్గం

హాంకాంగ్, మే 17: తమ దేశానికి వాణిజ్య ప్రతినిధివర్గాన్ని పంపవలసిందిగా చైనాకు మలేసియా విజ్ఞప్తి చేసింది.

ఈ ఆహ్వానాన్ని పెకింగ్ ఆమోదించినదని సమాచారం అందినట్లు ప్రకటించింది.

మలేసియా వాణిజ్య ప్రతినిధివర్గం ప్రథమంగా పెకింగ్ వెళ్లింది. ఈ ప్రతినిధి వర్గం పై రీతిగా చైనాను ఆహ్వానించింది.

ప్రపంచ శాంతిమండలి రమేష్‌చంద్రకు ప్రధాన కార్యదర్శి పదవి

బుడాపెస్ట్, మే 17: ప్రపంచ శాంతి మండలి అధ్యక్షుడిగా పోర్ హుక్కుల వారు కుడు డాక్టర్ రావు అమెర్‌వాడ ఎన్నికయినారు.

ఈ మండలి సమావేశం నిన్న పూర్తయింది. స్వర్గీయ మార్షల్ లూథరీకింగ్‌కు ఇచ్చినంచుకు జాలియట్ క్యూరీ స్థానే పతకాన్ని డాక్టర్ అమెర్‌వాడకు అందజేశారు. ఛైర్మన్లు గుయాలోఅబ్బులోవాకర్‌కు, ఓగోలేవ్, సంతోర్ సెబస్తియన్‌కు కూడా స్వర్ణపతకాలు ఇచ్చారు.

మండలి అధ్యక్షుడు వర్గంలో కమ్యూనిస్టు చైనా, సైగోనియా, సూడాన్, ఉత్తర వియత్నాం, వెనిజులా, మెక్సికో, అఖిల ఆఫ్రికా కార్మిక సంఘాల సమాఖ్యకు ఒక స్థానాన్ని కూడా ఉంచారు.

మండలి ప్రధాన కార్యదర్శిగా శ్రీ రమేష్‌చంద్రకు, మరో 14 మందితో కూడిన సెక్రెటేరియట్‌ను అధ్యక్ష మండలి ఖరారు చేసింది.

బంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాటం

ప్రపంచ శాంతిసమితి మద్దతు

బుడాపెస్ట్, మే 17: తూర్పుబెంగాల్‌లో పాకిస్థానుల హింసాకాండను వ్యతిరేకించాలనీ, ప్రజాస్వామ్య హక్కులు సాధనకు అక్కడి ప్రజలు సాగిస్తున్న పోరాటానికి ప్రపంచ శాంతి సమితి తన మద్దతు ప్రకటించింది.

శాంతి ఉద్యమానికి సంబంధించిన ప్రణాళికను ఈ సమావేశం ఆమోదించింది. దీనిలో తూర్పుబెంగాల్‌లో జరుగుతున్న సంఘటనలు ప్రముఖంగా పేర్కొనబడినవి.

తూర్పుబెంగాల్‌లో మూకుమ్మడి హత్యలను నిలిపివేయాలనీ, రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలనీ, ప్రజాస్వామ్య హక్కులను పునరుద్ధరించాలనీ, బంగ్లాదేశ్‌లోను, భారతలోవున్న తూర్పుబెంగాల్ ప్రజలకు అన్నదేశాలు ఇతోధికంగా సహాయంచేయాలనీ శాంతి సమితి తీర్మానించింది.

బంగ్లాదేశ్ ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ సమద్‌ఖజాద్ తమ దేశంలో జరుగుతున్న పోరాటం పూర్వాపరాలను వివరించారు.

అవసరాన్ని బట్టి కార్మికులకు వేతనాలు

కేంద్రకార్మికమంత్రి ఏర్పరచనున్న సమావేశం ఫలితం: రైల్వేసిబ్బందిసమాఖ్యకార్యదర్శిఆశాభావం

న్యూఢిల్లీ, మే 17: పారిశ్రామిక సంబంధాలపై కేంద్ర కార్మిక మంత్రి ఏర్పాటు చేస్తున్న సమావేశం ఫలితంగా పారిశ్రామిక కార్మికులకు అవసరం ప్రాతిపదికగా కనీస వేతనం వాస్తవ రూపం ధరించగలదని ఆశిస్తున్నానని, అఖిలభారత రైల్వే సిబ్బంది సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రియగుప్త నేడు పేర్కొన్నారు.

పరిశ్రమ విశేషజ్ఞుల సమావేశంలో ప్రసంగిస్తూ తమ సమాఖ్య ప్రతినిధిగా ఆ సమావేశంలో తాము అనుసరించే వైఖరిని ఆయన వివరించారు. తమ సమాఖ్య క్రింది సంఘాలలో 5 లక్షల మంది రైల్వే ఉద్యోగులు ఉన్నారని ఆయన తెలిపారు.

అవసరం ప్రాతిపదికగా కనీస వేతనం, ధరల ఆదుపు ప్రధానమైన అంశాలని ఆయన అన్నారు.

కనీస వేతన పరిమాణాన్ని గురించి ప్రస్తావిస్తూ ప్రభుత్వ లెక్కల ప్రకారం 1957లో జీవన వ్యయసూచి 110 పాయింట్లున్నప్పుడు రోజు 125 రూపాయలు పుండిపుండవలసిందని, అప్పుడు జీవన వ్యయసూచి 220 పాయింట్లున్నదనుకు అది కనీసం 260 రూపాయలు పుండాలని, ఆయన పేర్కొన్నారు.

ప్రత్యక్ష లేదా పరోక్ష వేతన ప్రాంతనను, వేతనాలను ఉత్పత్తిని అనుసరించడాన్ని తమ సమాఖ్య గట్టిగా వ్యతిరేకించగలదని, ఆయన స్పష్టం చేశారు.

మనదేశంలో కామికుల జీతాలు మనుగడకు అవసరమైన దానికన్నా చాలా తక్కువ స్థాయిలో వున్నవని, ఆయన అన్నారు. నిరుద్యోగం ప్రబలిపోయిందని ఆయన చెప్పారు. స్వాతంత్ర్యానంతరం ఉత్పత్తిలోను, ధరల విషయంలోను సంభవించిన పెరుగుదల కన్నా వేతనాలు ఎంతో వెనుకబడివున్నవని ఆయన చెప్పారు.

నమ్మెహక్కులో మినహాయింపులను తమ సమాఖ్య ప్రతిఘటిస్తుందని, సమ్మెకు కారణభూతమైన కారణాల తొలగింపునకుకూడా పట్టుబడుతుందని ఆయన పేర్కొనారు.

3వ కాలం తరువాయి

త్రిని గురించి వివరించారు.

ఈ సంస్థ 70 లక్షల రూపాయలఖర్చుతో రాబోయే రోజుల్లో ఉత్పత్తి ప్రారంభిస్తుందని ఆయన అన్నారు.

శ్రీ భూపేందర్‌సింగ్ వందన సమర్పణ చేశారు.

ఉప్పల్‌లో ఎలక్ట్రికల్ లామినేషన్స్ ఫ్యాక్టరీ

హైదరాబాదు, మే 17: ఇక్కడకు సమీపంలో గల ఉప్పల్‌లో ప్రయివేటు రంగంలో ఎలక్ట్రికల్ లామినేషన్స్ కర్మాగారం ఏర్పాటుకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు.

కోటిన్నర రూపాయల వ్యయంతో ఈ కర్మాగారం ఏర్పరుస్తున్నారు. ఈ సంవత్సరం చివర భాగంలో ఉత్పత్తి ప్రారంభమవుతుంది. 1973 నాటికి పూర్తి ఉత్పత్తి జరుగుతుంది.

హైదరాబాద్ కార్పొరేషన్ మందుల దుకాణాలపై అదుపు కేంద్రీకరణ

నగర పాలక సంఘం ఆసుపత్రుల్లో ఔషధాల దుర్వినియోగం నివారణకు చర్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 17: హైదరాబాద్ నగర పాలక సంఘానికి చెందిన మెడికల్ స్టోర్స్‌లన్నింటిని ఈ నెలాఖరునాటికి కేంద్రీకరించడం జరుగుతుంది.

నగర పాలక సంఘపు సికిందరాబాద్ డివిజన్‌లో ఏడుమున్సిపల్ ఆసుపత్రులు, అయిదు పోషకాహార కేంద్రాలు వున్నాయి. ఇంతవరకు ప్రతి ఆసుపత్రికి విడిగా మెడికల్ స్టోర్స్ వుంటున్నవి. ఇప్పుడు స్టోర్స్ కేంద్రీకరణ జరగడంతో ఔషధాల దుర్వినియోగం తగ్గిపోతుంది.

నగరపాలక సంఘపు అదనపు వైద్యాధికారిణి డాక్టర్ (శ్రీమతి) జానకీ రామచందర్, ఏడు ఆసుపత్రులు నుండి వీటిలో అయిదింటికే వైద్యాధికారు లున్నారని, తెలియజేశారు.

మిగతా రెండు ఆసుపత్రులలో వైద్యుల కొరత నివారించడానికి డి. ఎం. అండ్ ఎస్. అర్హత గల, పార్టిక్‌గా పని చేసే వైద్యులను కనీసం యిద్దరిని నియమించాలని ఆమె సూచించారు. ఆమె ఏప్రిల్ 1 వ తేదీ స్వీకరం చేశారు.

ప్రస్తుతం పున్న వైద్యాధికారులలో ఇద్దరు పంతుల వారిగా ఆ రెండు ఆసుపత్రులకు హాజరవుతుండడంవల్ల ప్రజలకు ఈ అసౌకర్యం కలుగుతున్నది.

పోషకాహార బృహత్ కార్యక్రమం గురించి ప్రస్తావిస్తూ, సికిందరాబాద్‌లో దీనికి సంబంధించిన కేంద్రాలు అయిదున్నవని, మురికి వాడలకు చెందిన పిల్లలకు వీటిలో పాలు, రొట్టె పంచిపెట్టబడుతున్నవని శ్రీమతి రామచందర్ తెలిపారు.

మురికి వాడల్లో పోటీలకు లైసెన్స్ తిప్పాలన్న ఉద్దేశ్యం ప్రస్తుతం లేదని, ఆమె చెప్పారు. పోటీలలో పారిశుద్ధ్యం విషయం చూసేందుకు అయిదు సూత్రాల కార్యక్రమం రూపొందించ బడుతున్నదని ఆమె వెల్లడించారు.

ప్రతి ఆసుపత్రికి ఒక్కటి చొప్పున మెడికల్ స్టోర్స్ వుంటున్నవి. ఇప్పుడు స్టోర్స్ కేంద్రీకరణ జరగడంతో ఔషధాల దుర్వినియోగం తగ్గిపోతుంది.

నగరపాలక సంఘపు అదనపు వైద్యాధికారిణి డాక్టర్ (శ్రీమతి) జానకీ రామచందర్, ఏడు ఆసుపత్రులు లున్నప్పటికీ వీటిలో అయిదింటికే వైద్యాధికారు లున్నారని, తెలియజేశారు.

మిగతా రెండు ఆసుపత్రులలో వైద్యుల కొరత నివారించడానికి డి. ఎం. అండ్ ఎస్. అర్హత గల, పార్టిక్‌గా పని చేసే వైద్యులను కనీసం యిద్దరిని నియమించాలని ఆమె సూచించారు. ఆమె ఏప్రిల్ 1 వ తేదీ స్వీకరం చేశారు.

ప్రస్తుతం పున్న వైద్యాధికారులలో ఇద్దరు పంతుల వారిగా ఆ రెండు ఆసుపత్రులకు హాజరవుతుండడంవల్ల ప్రజలకు ఈ అసౌకర్యం కలుగుతున్నది.

పోషకాహార బృహత్ కార్యక్రమం గురించి

విజయవాడ మురికి వాడలలో 2 లేక 3 అంతస్తులభవనాలనిర్మాణం

తమిళనాడు చీఫ్‌ఇంజనీయర్‌చే పరిశీలన : ఉన్నతాధికారులతో చర్చలు

విజయవాడ, మే 17: విజయవాడ పట్టణంలో మురికివాడల్లో గుడిసెల స్థానే రెండుమూడు అంతస్తుల యిళ్ళ నిర్మాణానికిగల అవకాశాలు పరిశీలనలో వున్నట్లు తెలుస్తోంది.

విజయవాడ పట్టణంలో యిళ్ళ స్థలాల కొరత మాత్రమేకాక విపరీతమైన ఖరీదు కావటంతో యిళ్ళబారులుగా నిర్మాణంచేయటం ఎక్కువ స్థలం వినియోగం కావలసి వుండటమేకాక స్థలానికే ఎక్కువ వ్యయం చేయాల్సి రావటంతో అంతస్తులు అంతస్తులుగా యిళ్ళ నిర్మాణంచేస్తే తక్కువ స్థలం తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి అవకాశం కలుగచేయవచ్చునని ఉన్నతాధికారుల స్థాయిలో అభిప్రాయం రూపొందుతున్నట్లు తెలుస్తోంది.

తమిళనాడులో మురికి వాడలలో యిటువంటి యిళ్ళు అనేకం యిదివరకే నిర్మాణం అయినాయి. అక్కడి అనుభవాన్ని పురస్కరించుకుని యిక్కడిమాదా గృహనిర్మాణాలు చేయాలనే ఆలోచనతో కేంద్రపరిశీలనకు జల విద్యుచ్ఛక్తి శాఖమంత్రి డా॥ కె. ఎల్. రావు తమిళనాడు ప్రభుత్వపు ఇంజనీయరును యిక్కడికి విచ్చేసి పరిస్థితులు, అవకాశాలు పరిశీలించవలసిందిగా కోరినట్లు తెలుస్తోంది.

తమిళనాడు చీఫ్ ఇంజనీయర్ శ్రీ జె. వాల్టర్ లూథరు ఉదయం యిక్కడికి విచ్చేసి పట్టణంలోని మురికి వాడలను పరిశీలించారు. నాతోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బ్రువ్వాస్ సింగ్‌శాఖ డైరెక్టరు శ్రీ జి. వెంకటరమణారెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ డా॥ బి. గోపాలకృష్ణరావు, సిటీ కాంట్రాక్టు సంయుక్త కార్యదర్శి శ్రీ కోట సుబ్రహ్మణ్యంగారలు కూడా మా పరిశీలనలో పాల్గొన్నారు.

శ్రీ వాల్టర్ యిక్కడి ఒక వారం రోజులు పాలువుండి మురికివాడలలో ఎత్తు అంతస్తుల యిళ్ళు నిర్మాణానికుగల అవకాశాలను క్షుణ్ణంగా పరిశీలించగ లరని తరువాత ఒక పథకంకూడా రూపొందించగలరని తెలుస్తోంది.

ఈ ఉదయం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మున్సిపల్ పరిపాలనాశాఖ డైరెక్టరు శ్రీలోక నాథం యిక్కడికి విచ్చేసి శ్రీ వాల్టర్‌తో మురికివాడలో ఎత్తైన యిళ్ళ నిర్మాణపు శాల గూర్చి చర్చించినట్లు తెలుస్తోంది.

కాకినాడ ప్రాంతంలో జాలరుల పస్తులు

సహాయంకోసం శాసనసభ్యునివిజ్ఞప్తి

కాకినాడ, మే 17: గత రెండు మాసాలుగా సముద్ర ప్రాంతంలో చేపలు పట్టడం లేనందున కాకినాడ తీర ప్రాంతంలోని వందలాది జాలరుల కుటుంబాలు పనిపాటలు లేక పస్తులు ఉండవలసి వస్తున్నదని శాసనసభ్యుడు శ్రీ పి. వి. జె. రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తీర ప్రాంతంలో నుర పడలు తరగడం ఈ పరిస్థితికి కొంతవరకు కారణం. వాతావరణ పరిస్థితులు సరిగ్గా లేకపోవడం కూడా కొంతవరకు కారణం. జాలరులు తమ జీవనాధారం కోసం చేపలు పట్టుతారు. ఈ దయనీయ జీవితాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆయన పేర్కొన్నారు. సరియైన సహాయం చేయక ఈ పస్తులు ఉండే పరిస్థితిని కొనసాగిస్తే ఆకలి చావులు సంభవించే పరిస్థితికి దారి తీయవచ్చునని ఆయన అన్నారు.

కాకినాడ తీర ప్రాంతంలోని జాలరులకు సత్వర సహాయం చేసి ఆదుకోవలసినదిగా మంత్రులు, శాఖల అధిపతులను ఆయన కోరుతున్నారు.

పరిశ్రమల ఏర్పాటులో ముందడుగు

ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 17: రాష్ట్రంలో పంజాబీ పారిశ్రామికవేత్తలు, ఎక్కువగా వస్తుగాను, ఉత్సాహంగాను పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు వస్తున్నందుకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఎన్ని నగరం పాత పేరులోని ఉప్పల్‌లో జూపూ స్టీల్ మరియు ప్రెస్ నర్కర్ల సంస్థకు స్థాపన చేస్తూ అన్నారు.

జూపూ స్టీల్ సంస్థ యజమానులను అభినందిస్తూ ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కలిగించిందన్నారు.

సభకు జూపూ సంస్థ అధ్యక్షుడు శ్రీ దంతోష్‌సింగ్ జూపే అధ్యక్షత వహించారు.

సభలో ఆంధ్రప్రదేశ్ చిన్న పరిశ్రమల సంఘం అధ్యక్షుడు శ్రీ సి. మాధవరెడ్డి మాట్లాడుతూ, జూపూ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో నెలకొన్న కర్మాగారాలు స్థానిక గిరిజన, అనుసూచిత సోదరులకు ఉత్సాహంగా పరిశ్రమల స్థాపనకు ప్రయత్నించాలని అన్నారు.

అంతకు ముందు శ్రీ సంత్ ఏసింగ్ జూపే అతిథులకు స్వాగతం పలికారు. ఈ సంస్థ జనరల్ మేనేజర్ ఎలక్ట్రికల్ లామినేషన్స్ ఉత్పత్తి

మిగతా 5వ కాలంలో

ఆకాశవాణి

బుధవారం, మే 19

హైదరాబాద్-ఎ

(405.4 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తి ముక్తావళి 7.15 చిత్రసీమ 7.30 ఎస్. ఎస్. బాలసుబ్రహ్మణ్యం 8.30 నోరి శ్రీనివాసశర్మ : వయోలిన్.

మ:—12.05 చిత్రసీమ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజము 1.40 చిత్రసీమ.

సా:—5.30 విజయవాడవరకు 5.55 ప్రసారవిశేషాలు 6.25 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.15 నేను నా భవిష్యత్తు—గోష్ఠి 7.30 చిత్రసీమ 7.45 నాటిక 8.15 జానపద గేయాలు 8.30 నోరి శ్రీనివాసశర్మ : వయోలిన్ 9.15 చిత్రసీమ 10.00 ఎస్. ఎస్. బాలసుబ్రహ్మణ్యం 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

(2174 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీతం 6.45 సితార్ 7.15 యువభారతి

మ:—2.00 ఫిల్మ్‌గానే 2.10 ఉర్దూలో వార్తలు 2.20 నిలయ విద్వాంసుడు 2.30 శాస్త్రీయ సంగీతం 2.50 నిలయ విద్వాంసుడు 3.00 ప్రసారసమాప్తి.

సా:—5.30 యువభారతి 9.00 ఫిల్మ్‌గానే 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తి ముక్తావళి 7.15 టి. దక్షిణామూర్తి : క్లారినెట్ 8.30 హైదరాబాద్ వరె.

మ:—12.00 అమీర్‌ఖాన్ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళాసమాజం 1.40 నసీడి పంటలు 2.01 టి. దక్షిణామూర్తి : క్లారినెట్.

సా:—5.30 మంచిరాజు సత్యనారాయణమూర్తి 5.55 స్థానిక ప్రకటనలు 6.15 లలిత సంగీతం 6.30 జానపదగేయాలు 6.45 వెంగుబాబు 7.15 సంటిసీమలు 7.45 చెరపకురా (నాటిక) 8.15 యువభారతి 9.15 ప్రసంగం 9.45 లలిత సంగీతం 10.00 మంచిరాజు సత్యనారాయణమూర్తి 10.35 జనగణమన.

(నిళాపట్నం:—322.6 మీ)
(ఉ:—6.00 నుండి 9.00 వరకు)
(మ:—12.00 నుండి 2.00 వరకు)

మద్రాసు

(416.7 మీ)

ఉ:—6.00 వందేమాతరం 7.00 సంగీతం 7.30 మ. శ్రీనివాస్ అయ్యర్ 8.45 చిత్రసీమ 9.10 [illegible]

(మధ్య:—333.3 మీ)
(విశాఖపట్నం:—322.0 మీ)

సా:—5.30 నుండి రా:—11.05 వరకు

మ:—12.00 ఎస్. శివమూర్తి : వయోలిన్ 1.30 చిత్రసీమ 1.40 అయ్యగారు 2.10 గాత్రం 2.30 ఎస్. బాలమూర్తి : వయోలిన్ 3.00 [illegible]

సా:—5.00 గాత్రం 6.30 అయ్యగారు సంగీతం 6.40 చిత్రసీమ 9.15 యువకులు 9.45 సంగీత సంధ్య 10.00 [illegible] 11.00 [illegible].

శ్రీ డి. సంజీవయ్య

హైదరాబాదు, మే 17: అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య మే 20వ తేదీన సికింద్రాబాద్‌లో లుంబిడకు వచ్చి అక్కడి నుండి కారులో నాగార్జున సాగర్ వెళతారు. మే 21 తేదీ నాగార్జునసాగర్ నుండి హైదరాబాద్ వచ్చి విమానంలో ఢిల్లీ వెడతారు.

సంతతం ఆనందదాయకం పట్రాలు బంగారు నగలు వెండి సామాగ్రి తయారుచేయువారు

వీకమ్‌సి జ్యూయలర్స్

1893

స్థాపించి
112, నేతాజీ రోడ్, మద్రాసు-1
ఫోన్ : 31408
123, మౌంట్ రోడ్, మద్రాసు-6
ఫోన్ : 86242

V.G.B.





Toshiba REMCO

టేబుల్ ట్రాన్సిస్టర్

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ట్రాన్సిస్టర్ నిర్మాతలు, జపాన్‌లోని తోషీబా యొక్క సహకారముతో మనోహరముగా స్టయిల్ చేయబడిన గెయిషా తయారుచేయబడుచున్నది. ఉత్కృష్టమైన ఈ 'సెన్సిటివ్' నెట్, మీడియమ్ మరియు షార్ట్‌వేవ్ బ్యాండ్‌లలో అన్ని స్టేషన్లను అందుకొంటుంది. అందముగా డిజైన్ చేయబడిన గెయిషా స్పష్టముగా, చక్కగా, బిగ్గరగా వినిపించ చేస్తుంది. ఇంకా ఏమిటంటే, దాని వెల కూడా తక్కువ.

గెయిషా-3 బ్యాండ్లు 8 ట్రాన్సిస్టర్ల మోడల్ లోపల నిర్మితమైన ఏరియల్ మరియు ఇయర్ ఫోన్, బ్యాటరీ ఎలిమినేటర్ల కనెక్షన్ల కోసం జాక్‌లు కలిగివుంది.

అది పనిచేయుట మరియు దాని వెల వలన దానిని చూడగానే, ఈ అందమైన గెయిషాను కొనవలెనని ప్రతి వ్యక్తికి అనిపిస్తుంది.

వెల: రూ. 310 మరియు అమ్మకపు పన్ను అదనము.

రెమ్‌కో రేడియోలు
స్పష్టమైన శబ్దమునకు సాటి లేనివి

REMCO
రేడియో & ఎలెక్ట్రికల్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లి.
మైసూరు రోడ్, బెంగుళూరు.

రేపే విడుదల!

లక్ష్మీ కళా చిత్ర వారి...

రైతుబిడ్డ

నిర్మాత: కోట్ల వెంకట్రామయ్య

నిర్వహణ: మేడా వెంకట రమణమూర్తి

ఈదిగువ కేంద్రములలో

ఉదయం 8-55 ని.ల. ఆటతో ప్రారంభం

శ్రీ దుర్గా కళామందిరం	....	విజయవాడ
రమా పిక్చర్ ప్యాలెస్	....	అమలాపురం
రాయల్ టాకీస్	....	తణుకు
విజయాటాకీస్	....	తాడేపల్లిగూడెం
శరత్ టాకీస్	....	గుడివాడ
సత్యనారాయణ టాకీస్	...	భీమవరం
నాజ్ థియేటర్	....	చీరాల
సీతారామ పిక్చర్ ప్యాలెస్	....	ఒంగోలు
శేష్ మహల్	....	నెల్లూరు
బృందావన్ టాకీస్	...	మచిలీపట్నం
స్వరాజ్ టాకీస్	....	తెనాలి
నాజ్ థియేటర్	....	గుంటూరు
వెంకటాద్రి టాకీస్	....	ఏలూరు
అశోక్ మహల్	....	రాజమండ్రి
థియేటర్ కల్పనా	....	కాకినాడ
రామకృష్ణ పిక్చర్ ప్యాలెస్	....	అనకాపల్లి
సరస్వతి పిక్చర్ ప్యాలెస్	....	విశాఖపట్నం
కల్పనా థియేటర్	....	విజయనగరం
రామకృష్ణ థియేటర్	....	శ్రీకాకుళం
శాయిబాబా టాకీస్	....	కర్నూలు
శాయిబాబా మూవీలాండ్	....	కడప
శ్రీ గురురాఘ్ టాకీస్	....	చిత్తూరు
శ్రీకాంతం టాకీస్	...	అనంతపూరు
పళని పిక్చర్ ప్యాలెస్	....	తిరుపతి
సంఘం	....	బళారి
వెంకటేశ	....	హైదరాబాద్
అపర	....	హైదరాబాద్
చిత్రాణి	....	సికింద్రాబాద్
రామాటాకీస్	...	వరంగల్
వెంకటలక్ష్మి టాకీస్	....	ఖమ్మం
పిక్చర్ ప్యాలెస్	....	నిజామాబాద్

పంపిణీదారులు: ఆంధ్ర: విజయా కంబైన్సు

నైడెడ్: బలరామ్ పిక్చర్స్- నైజాం: శ్రీనేషనల్ ఆర్ట్ పిక్చర్స్

అయిదు సంవత్సరాలలో సమృద్ధిగా ప్రతి పంట

కేంద్ర వ్యవసాయ శాఖ కమిషనర్ వివరణ

బొంబాయి, మే 17 : రాబోవు మూడు సంవత్సరాల నుండి అయిదు సంవత్సరాలలోగా ప్రతి కొరతకు స్వస్తి చెప్పే విధంగా సమగ్ర ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని కేంద్ర వ్యవసాయశాఖ చేపట్టనున్నది.

పైరు పండ్ల విస్తరణకి దారి తీసిన అధిక పంటలకు సంబంధించిన సమగ్ర ప్రాతిపదికనలేని ప్రతికి సంబంధించిన కార్యక్రమాన్ని కూడా రూపొందిస్తారని కేంద్రప్రభుత్వ వ్యవసాయ కమిషనర్ డాక్టర్ ఎ. ఎస్. చీమా పత్రికా విలేఖరులకు చెప్పారు. ఇది ప్రభుత్వ వ్యవసాయ విధానంలో గొప్ప మార్పు. ప్రతి, నార, వాణిజ్యపంటలకు సంబంధించిన కార్యక్రమంలో మూడు అంశాలు ప్రముఖంగా ఉంటాయి. సంకర విత్తనాలు, ఎరువుల వాడకం మొదలయినవి, తెగుళ్ళ నివారణ సంగతులు— ఈ మూడు అంశాలు కారణంగా గోధుమ పంట ఇబ్బడి ముబ్బడిగా పండింది.

22 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమం రూపొందించడం జరిగింది, ఆర్థిక సంజూరీ కోసం వీక్షిస్తున్నారని ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమం క్రింద రాబోవు మూడు సంవత్సరాలలోను ఎనిమిది లక్షల జెట్ల ప్రతి అదనంగా సంపాదనలని భావిస్తున్నారు. ప్రస్తుతం ఒకే బ్యాచ్ పంట పండుతూ, మొక్క పంటలు పండించడానికి అభివృద్ధి పరచబడిన ప్రాంతాలను ఎన్నుకు చేస్తారు.

పశ్చిమ బెంగాలులో ప్రతి పంట పండించే కార్యక్రమాన్ని భారీయెత్తున అమలుపరచ సంకల్పించారు. సుందర, బస్తీ తరిజార మెట్ట ప్రాంతాలలోను పండిస్తారు. నాలుగుచేల ఎకరాలలో ప్రయోగాత్మకంగా పండించారు. అది ఆర్థికంగా గిట్టుబాటు అవుతుందని తేలింది. ధాన్యం పంటకు ఇబ్బంది లేకుండా డిశంబరునుండి మే వరకు ప్రతి పండించ వచ్చు. వర్తమాన సంవత్సరంలో పశ్చిమ బెంగాలులో లక్ష ఎకరాలలో ప్రతి పైరు వేస్తారు.

సంకరజాతి-4 అనే ప్రతి విత్తనం వివిధ ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా వేశారు. ఎకరానికి ఆరుబేళ్ళు ప్రతి పండింది. ఇంతటి పంట ప్రపంచంలో ఎక్కడా లేదు. ఇది బాగా చెప్పుకోదగిన అంశమని డాక్టర్ ఎ. ఎస్. చీమా అన్నారు. మెక్సికోలోని ఇబ్బారిలో ఈ రకం ఎక్కువ ఫలసాయాన్ని ఇచ్చింది.

భారతదేశంలో ఎక్కువ ప్రాంతంలో ప్రతి పండిస్తారు. అయితే ప్రపంచంలో కల్లా తక్కువ ఫలసాయాన్ని ఇస్తుంది.

సంకరజాతి-4 మూడు లక్షల ఎకరాలలో వేస్తారనీ ఎకరానికి సగటున మూడు బేళ్ళు పండగలదని భావిస్తున్నట్టు డాక్టర్ చీమా పేర్కొన్నారు. హామీలుగా భారత దేశంలో ప్రతి పండే చోట్ల ఎకరానికి బేలున్నర మాత్రమే సగటున పండుతుంది.

—:o:—

ఫిల్మ్ పరిశ్రమకు ప్రభుత్వ సహాయం

మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం హామీ

మద్రాసు, మే 17 : దేశం మొత్తంమీద ఉన్నతమైన బహుమతులు పొందడమే కాక, అంతర్జాతీయ ప్రతిష్ఠను కూడ పొందే లాగున ఉత్తమ చలన చిత్రాలు నిర్మించాలని ప్రణాళికా శాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్నటిరోజున దక్షిణ దేశ చలన చిత్ర నిర్మాతలకు విజ్ఞప్తి చేశారు. దక్షిణ భారత ఫిల్మ్ వాణిజ్య మండలివారు తనకు చేసిన సన్మానానికి శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ నిర్మాతలకు ప్రభుత్వ సహాయంపై హామీ నిచ్చారు.

ఈ సభకు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి అధ్యక్షత వహిస్తూ తమిళనాడునుంచి లోక్‌సభకు శ్రీ సుబ్రహ్మణ్యం పోటీ చేస్తే రాష్ట్ర ప్రజల తరపున ఆయనకు తప్పక విజయం లభించగలదని హామీ నిస్తున్నామన్నారు. శ్రీ సుబ్రహ్మణ్యం అధికారంకోసం ప్రాకులాడే వ్యక్తి కాదని మధ్యంతర ఎన్నికలలో పోటీ చేయరాదనే నిర్ణయమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ప్రారంభంలో మండలి అధ్యక్షుడు శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ స్వాగతం చెప్పుతూ ముడి ఫిల్ముల, రంగు ఫిల్ముల, కొరతను నివారించటానికి వెంటనే చర్యలు తీసుకోవాలని, ఉదాక మండలంలో వెలకొల్పిన ముడి ఫిల్ము ఫ్యాక్టరీ చలన చిత్ర పరిశ్రమ అవసరాలు తీర్చలేక పోతున్నామని, అందుచేత దేశంలో రంగు ఫిల్ము తయారీకి ఒక మంచి సంస్థ సహకారం పొందాలని కోరారు. చలన చిత్రాల ప్రదర్శనకు అవసరమైన కార్బన్లు కూడ కొరతగా ఉన్నట్లు ఆయన ఫిర్యాదు చేశారు.

—:o:—

కొడైకెనాల్ పెట్రోలురేషన్ రద్దు

నాగర్‌కోయిల్, మే 17: బహుజాతి సమితి ఆంక్షల ఫలితంగా 14 సంవత్సరాల క్రితం విధించిన పెట్రోలు రేషనింగును కొడైకెనాల్ ప్రభుత్వం నేడు రద్దు చేసింది. చేసింది. ఈ విషయాన్ని పరిశ్రమల మంత్రి జాక్ ఎస్పెట్ ప్రకటించారు.

ఏకపక్షంగా బయాన్ స్మిల్ ప్రభుత్వం స్వతంత్రం ప్రకటించుకున్నాక యిది పరలో సమితి లూ ఆంక్షలను నిరసించింది.

భారత్‌కు సమస్యగా మారిన పాకిస్తాన్ ఆంతరంగిక సమస్య

బంగ్లాదేశ్ శరణార్థుల విషయమై ప్రధాని ప్రకటన: భారత్ ఉండగా సహాయానికి హామీ

బాన్‌గావ్, (24 పరగణాలు), మే 17 తూర్పుబెంగాల్‌నుంచి భారతదేశంలోనికి భారీ ఎత్తున వలసవస్తున్న కాందిశీకుల వలన సంభవించిన ఆర్థిక సమస్య మాత్రమేగాక రాజకీయ, సాంఘిక సమస్యకూడా అని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

సమీపపు రాష్ట్రాలలోని శరణార్థుల శిబిరాలలో శ్రీమతిగాంధి పర్యటిస్తూ అయిన అనంతరం పత్రికావారితో మాట్లాడుతూ ఇలా అన్నారు.

"అది మనకు సహాయం చేసే సమస్య మాత్రమే కాదు. అది ఆర్థిక సమస్య. ఇది మనకు ఆర్థిక, రాజకీయ సమస్యకూడా. పాకిస్తాన్ ఆంతరంగిక సమస్య కారణమైంది భారతదేశ ఆంతరంగిక సమస్యగా మారుతోంది.

ప్రధానమంత్రి బాన్‌గావ్, పెట్రాపోల్ లలోని శరణార్థుల శిబిరాలకు వెళ్ళినప్పుడు అక్కడి స్త్రీలు చెక్కి చెక్కి ఏడుస్తూ నర్తనపడిపోతూ పైనికుల దురంతాలను గాథలుగా వివరించారు.

బాన్‌గావ్ శిబిరంలో 15 వేల మంది కాందిశీకులు ఉన్నారు. అక్కడి స్త్రీలు తమ కళ్ళవెంట తమ భర్తలను, కుటుంబంలోని ఇతరులను పాకిస్తాన్ పైనికులు హత్యచేశారని చెప్పుతూ హృదయాలు ఏడ్చారు. ఇప్పుడు తాము ఎక్కడికి వెళ్ళాలి అని అడిగారు.

ఈ విషయాలన్నీ ప్రధానమంత్రి చలించిపోయారు., వారిని ఓదార్చడంచేతనికి శ్రీమతి గాంధికి మాటలు రాలేదు.

భారతదేశంలో ఉండగా కాందిశీకులకు ఏలాంటి పరకు పూర్తి సహాయం చేయగలమని కాందిశీకులకు ప్రధాని హామీ ఇచ్చారు.

శరణార్థులు శ్రీమతి గాంధికి జై బంగ్లా నినాదాలతో ఘనమైన స్వాగతం ఇచ్చారు.

కాందిశీకుల సమస్యలను ప్రస్తావిస్తూ శ్రీమతి గాంధి మాట్లాడుతూ, తూర్పు బెంగాల్ ప్రజలు ప్రజాస్వామ్యం కోసం పోరాటం చేశారనీ కాని వారు విజయాన్ని సాధించినా దురదృష్టవశాత్తు అక్కడ ప్రజాస్వామ్యం వెలకొనలేదనీ అన్నారు. అక్కడి ప్రజలను బాధించి, హడంగొట్టి వారిదేశంనుంచి గెంటివేశారనీ, మానవత్వాభావంతో యీ కాందిశీకులను భారతదేశం సహాయం చేస్తున్నదనీ అన్నారు.

ప్రజాస్వామ్యం కోసం జరిపిన పోరాటాన్ని మతతత్వంగా అభివర్ణిస్తూ, తూర్పు పశ్చిమ పాకిస్తాన్ ప్రజల మధ్య విభేదాన్ని సృష్టించడానికి పశ్చిమ పాకిస్తాన్‌వారి కొందరు ప్రయత్నించడం విచారకరమన్నారు.

గాయపడినవారిని శ్రీమతి గాంధి పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. గాయపడిన వారిలో ఏడేళ్ళకుర్రవాడు హబిల్‌ఖాన్ ఉన్నాడు. పాకిస్తాన్ పైనికులు జరిపిన కాల్పులలో ఇతని కాళ్ళు తెగిపోయాయి. ఆసుపత్రిలో శరణార్థుల చికిత్సకు చేసిన ఏర్పాట్ల వివరాలను కూడా ప్రధాని తెలిసికొన్నారు.

—:o:—

కావేరీలోయ ప్రాజెక్టులు

యింకా కేంద్రం అనుమతించలేదని మైసూరు గవర్నర్ వెల్లడి

బెంగుళూరు, మే 17 : కావేరి నదీ లోయలో నిర్మించవలసిన హేమవతి, హారంగీ కాలనీ ప్రాజెక్టులకు ఇంకా కేంద్రం అనుమతి ఇవ్వలేదని రాష్ట్ర గవర్నరు శ్రీ ధర్మవీర అన్నారు.

ఆయన విలేఖరులతో ప్రసంగిస్తూ ఈ ప్రాజెక్టులకు కేంద్రం అనుమతి ఇస్తే 1924 బచ్చందానికి పైమాటు కట్టుబడి వుంటుందని తాము కేంద్రానికి హామీ ఇచ్చినట్లు వచ్చిన వార్త అబద్ధమని గవర్నర్ స్పష్టం చేశారు.

భారత్, బ్రిటన్‌ల మధ్య సహకారం పెంపునకు కృషి

—రాష్ట్రపతి వివరణ

న్యూఢిల్లీ, మే 16 : భారత్, బ్రిటన్ మధ్య సహకారం పెంపొందడానికి అనేక అవకాశాలు కలవని, అయితే రెండు దేశాలు తమ ప్రయోజనాల విషయంలో సంకుచిత అభిప్రాయాలు లేకుండా వుండాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి చెప్పారు.

భారత్‌లో కొత్తగా నియమించబడిన బ్రిటిష్ హైకమిషనర్ జె. పెరాన్స్ గార్వే తీసుకువచ్చిన నియామక పత్రాలను స్వీకరిస్తూ రాష్ట్రపతి పై విధంగా అన్నారు.

సమ హోదాపై సమభాగస్వామ్యం ప్రాతిపదికపై రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగు పరచుకోవాలని భారత్ ఎదురు చూస్తున్నదని శ్రీ గిరి పేర్కొన్నారు.

కామన్వెల్త్ సంబంధాల భవిష్యత్తు పట్ల అనేక అనుమానాలు తలయెత్తిన ఈ సమయంలో శ్రీ గార్వే భారతకు వచ్చారని. సమిష్టి ప్రయోజనాల కోసం రెండు దేశాలు కృషి చేయాలని ఆయన అన్నారు.

బ్రిటిష్ హైకమిషనర్ శ్రీ గార్వే మాట్లాడుతూ అస్తవ్యస్థంగా వున్న నేటి పరిస్థితులలో భారత్‌తో సమ భాగస్వామ్యం ప్రాతిపదికపై సంబంధాలు అభివృద్ధి చేసుకోవాలని తమ దేశం ఆసక్తితో కలదని చెప్పారు.

లావుపాటి మనుష్యుల సమస్య

పాణాజి, మే 15 : లావుపాటి మనుష్యులు ఇన్సూర్ చేస్తామంటే ఎల్. ఐ. సి. ఎందుకు ఒప్పుకోదు అన్న ప్రశ్న కూడా నేడు ఎల్. ఐ. సి. అధ్యక్షుడి ఒక పత్రికా విలేఖరుల గోష్ఠిలో వచ్చింది. ఒక విలేఖరి ఆయన్ను ఆ ప్రశ్న అడిగాడు.

అందుకు సమాధానం ఇస్తూ—లావుపాటి వారు హాయిగా సంతోషంగా నవ్వుకుంటూ వుండవచ్చు, ఎంత కాలం బ్రతకనూవచ్చు. మామూలుగా వున్న ఎటువంటి మనిషి అయినా ఇన్సూర్ చెయ్యవచ్చు. కాని ఆక్చ్యుయరీలు వేరే విధంగా అలోచిస్తారు.

లావుపాటి మనుష్యులంటే ఎల్.ఐ.సి. కి వైముఖ్యం ఏమీలేదని, వారి సహాయం చెయ్యడానికి గూడా ఎల్. ఐ. సి. ప్రయత్నం చేస్తున్నదని ఆయన చెప్పారు.

—

ఢిల్లీ ఎన్నికల్లో కొత్త కాంగ్రెసు పరాజయం

పరిశీలనకు శ్రీ దర్బారాసింగ్ నియామకం

న్యూఢిల్లీ, మే 17 : ఢిల్లీ కార్పొరేషన్ ఎన్నికలలో కొత్త కాంగ్రెసు ఘోర పరాజయానికి కారణాలను పరిశీలించి నివేదిక తయారుచేసేటందుకు పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యుడైన శ్రీ దర్బారా సింగును నియమించారు.

శ్రీ దర్బారాసింగ్ మూడువారాల గడువులోగా పార్టీ అభ్యర్థుల లోపాలను, పార్టీ యంత్రాంగంలోని లోపాలను కూడా పరిశోధించి తమనివేదికను కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్యకు సమర్పిస్తారు.

లోగడ ఢిల్లీ మునిసిపల్ ఎన్నికలలో పార్టీ పరాజయంపై పరిశోధనకు ఏర్పాటు చేసిన ముగ్గురు సభ్యుల సంఘం శ్రీ దర్బారాసింగ్‌ను నియమించటంతో రద్దు అయిందని కొత్త కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజీత్ యాదవ్ చెప్పారు. ఢిల్లీలో పార్లమెంటు ఎన్నికలలో ఘన విజయం సాధించిన కొత్త కాంగ్రెసుకు అటు తరువాత జరిగిన మునిసిపల్ ఎన్నికలలో పరాజయం ఎదురవటం పార్టీ అధినాయకత్వానికి అసంతృప్తిని కలిగించింది.

వివాహాది శుభకార్యములకు డెన్నరు పార్టీలకు

నమ్మకమైన పాతబియ్యం

శ్రీ విజయ రైస్ కంపెనీలో

లభించును

గవర్నరుపేట - విజయవాడ

ఫోన్: 3704

త్రిగ్విజయంగానడుస్తుంది!

విజయవాడ ..... జగదీప్ టాకీస్

వైజాగ్ ..... మనోరమ

గుంటూరు ..... విజయలక్ష్మి

సంజయ్ ముంబాయ్ A.G. ఫిలిమ్స్

మేరా

కల్పిత కథా చిత్రం

R.D. భర్మన్ మధుర సంగీతం విందాం.

బంగ్లాదేశ్ సహాయ నిధికి

చలన చిత్రోత్సవం

విజయవాడ - శ్రీనివాస మహాల్‌లో

18-5-71 రవీంద్ర ఆర్టు పిక్చర్సు ధర్మదాత

19-5-71 రాజలక్ష్మి వారి వీరాభిమన్యు

20-5-71 రవీంద్ర ఆర్టు పిక్చర్సు బంగారుగాజులు

రోజూ 3 ఆటలు — శని, ఆదివారాలు 4 ఆటలు

గమనిక : ప్రతి ఆటకు ఒక గంట ముందు రిజర్వు కాబడిన అడ్వాన్సు బుకింగ్ కలదు.

ఇట్లు

"విశాలాంధ్ర", విజయవాడ.

అందమైన ఆడది ఒంటరిగా కనిపిస్తే. బరితెగిపోయి ప్రవర్తిస్తారు కొంతమంది మగాళ్లు. భయపడ్డానా అని భయపడుచక తప్పదు.

విజయ ధంకా మ్రోగిస్తుంది

రవి ఆర్ట్ ఫిలిమ్స్ వారి

రివాల్వర్ రాణి

తెలుగు కుటుంబరావు దర్శకత్వంలో సైరాన్

భద్రత ఒక్కటే తాళముపై ఆధారపడితే, ఆ తాళము ఒక్కటే అయి ఉంటుంది—

నమ్మదగినదని, అది బ్యాంకులలో, ఫ్యాక్టరీలో, గిడ్డంగులలో ఉపయోగించ బడుతుంది. తయారీలో కచ్చితమైనది. ప్రతి తాళపు ప్రతి చెవి భిన్నమైన కాంబినేషనుతో కోయబడింది. నవ-తాళ్ దొంగలు తీయలేకుండ. అత్యుత్తమమైన రక్షణను ఇచ్చుటకు తయారుచేయబడినవి. తయారుచేసేవారు గోద్రెజ్— భద్రత సాధనములు చేయుటలో 70 సంవత్సరములకు పైగా అనుభవముగలవారు.

నవ-తాళ్

నాలుగు సైజులలో:
40 మిమీ (5 లివర్లు)
50 మిమీ (6 లివర్లు)
67 మిమీ (7 లివర్లు)
85 మిమీ (8 లివర్లు)

గోద్రెజ్ ఎల్లప్పుడు లంగరు మార్కుకోసమే అడగండి

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226